జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 134 విశాఖపట్నం | శనివారం 29 జనవరి 2022 | 8 పేజీలు | వెల : 5.00

# ఇక జమిలీ ఎన్నికల అడుగులేనా..?




వన్ నేషన్-వన్ ఎలక్షన్ తో పాటు వన్ నేషన్-వన్ వోటర్ లిస్ట్ అంటూ రెండు నినాదాలను బీజేపీ కార్యకర్తలకు అందించారు. స్థానిక ఓటర్ల గుర్తింపు, వారితో సంపర్కం, బీజేపీకి ఓటు వేసేలా మోటివేట్ చేయడం... ఇలా గ్రౌండ్ లెవెల్లో కీలకమైన పాత్ర పోషించే పన్నా ప్రముఖ్ లతో మోడీ ఇంటరాక్ట్ అయ్యారు. లోకల్ వోటర్ లిస్టులో ఒక్కో పేజీకి ఒక్కో ఇంచార్జ్‌ని బీజేపీవారు ఈపాటికే నియమించుకున్నారు. ఆ పేజీలో ఉండే ఓటర్లను కలవడం, వారితో స్నేహం పెంచుకోవడం, బీజేపీకి ఓటు వేసేలా వారిని మోటివేట్ చేయడం... వారిద్వారా మరింత మంది ఓటర్లను ప్రభావితం చేసేందుకు వారిని సోషల్ మీడియాలో కూడా యాక్టివేట్ చేయడం... ఇదీ పన్నా ప్రముఖ్ ల పని. మరి లోకల్ లెవెల్లో పనిచేసే పన్నా ప్రముఖ్ లకు జాతీయ సబ్జెక్టయిన వన్ నేషన్, వన్ ఎలక్షన్ అనే అంశాన్ని ఎందుకు వినిపించారు? ఇక్కడే ఉంది అసలైన కిటుకు. బీజేపీని ప్రజలంతా జాతీయపార్టీగా ఆదరిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే జాతీయ పార్టీగా మాత్రమే చూస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ అంశాల్లో మోడీకి మరో ప్రత్యామ్నాయం లేదని సామాన్య ఓటర్లు సైతం చెబుతున్న మాట. అక్కడివరకు బానే ఉంది. ఎటొచ్చీ రాష్ట్రాల అసెంబ్లీల్లోనే బీజేపీ నెంబర్ పెద్దగా వర్కవుట్ అవడం లేదు. రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలు ఉంటేనే ఎమ్మెల్సీల సంఖ్య పెరుగుతుంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోనే రాజ్యసభ సభ్యుల కేటాయింపు జరుగుతుంది. రాజ్యసభలో తగినంత బలం ఉంటేనే ఏ బిల్లయినా పాస్ అవుతుంది. లేకపోతే బీజేపీ నాయకులు అనుకున్న బిల్లులేవీ ఆమోదం పొందవు. ఇప్పుడు కూడా బీజేపీకి రాజ్యసభలో తగినంత బలం లేదు. అందుకే రాష్ట్రాల అసెంబ్లీల మీద బీజేపీ హైకమాండ్ కన్నేసింది. ప్రజల్ని బీజేపీ వైపు మొగ్గు చూపేలా చేయాలంటే స్థానిక పన్నా ప్రముఖ్ లే ఎంతో కీలకం. వారి ద్వారానే వన్ నేషన్-వన్ ఓటర్ లిస్ట్ కోసం ఓటర్లను సమాయత్తం చేసి వన్ నేషన్-వన్ ఎలక్షన్ దిశగా మోటివేట్ చేయడమే అసలైన ఉద్దేశంగా విశ్లేషకులు భావిస్తున్నారు.దేశమంతా గర్వించే 370 ఆర్టికల్ రద్దు నిర్ణయంతో బీజేపీ కీర్తి విపరీతంగా పెరిగిపోయింది. సామాన్య జనానికి బాగా కనెక్ట్ అయింది. అటు రాంమందిర్ ఇష్యూను కూడా ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా కోర్టు ద్వారా పరిష్కారం దొరకడానికి ఎంతో సక్సెస్ ఫుల్ గా కృషి చేశారు. ఇన్ని పాజిటివ్ అంశాలున్నప్పుడు ప్రజల్ని ఆయా రాష్ట్రాల్లో కూడా తమకే ఓటు వేసేలా ఎందుకు చేయరాదన్నదే మోడీ జమిలి కామెంట్లలోని పరమార్థంగా చెబుతున్నారు. సార్వత్రిక ఎన్నికలతో పాటే రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఎన్నికలు జరిగితే ఎంపీ అభ్యర్థులతో పాటు స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థులను కూడా తమవారినే చట్టసభల్లోకి ప్రజలు పంపిస్తారని మోడీ-షా ద్వయం ఆలోచిస్తున్నారు. అందుకే గత కొంతకాలంగా జమిలి అంశాన్ని ముందుకు తెస్తున్నారు. అదే జరిగితే బీజేపీ ప్రాభవం విపరీతంగా పెరుగుతుందని, ఆ హవాను తట్టుకోవడం ప్రాంతీయ పార్టీలకు అయ్యే పని కాదన్న అభిప్రాయాలున్నాయి. (మిగతా 2లో..)

## దేశం పట్ల బాధ్యతల నిర్వహణలో ..
## ఎన్‌సిసి శిక్షణ ఉపయోగపడుతోంది : మోదీ

న్యూఢిల్లీ : దేశం పట్ల తన బాధ్యతలను నిర్వర్తించేందుకు అమితమైన బలం తనకు ఎన్‌సిసిలో పొందిన శిక్షణ వల్ల లభిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. శుక్రవారం న్యూఢిల్లీలోని కరియప్ప మైదానంలో జరిగిన ఎన్‌సిసి ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.గణతంత్ర దినోత్సవాల శిబిరం ముగింపు సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 28న ఈ ర్యాలీ జరుగుతుంది. మోదీ మాట్లాడుతూ, "మీలాగే నేను కూడా ఒకప్పుడు చురుకైన ఎన్‌సిసి కేడెట్‌నని చెప్పడం గర్వంగా ఉంది. ఎన్‌సిసిలో నేను పొందిన శిక్షణ, నేర్చుకున్న విషయాలు, దేశం పట్ల నా బాధ్యతలను నిర్వర్తించడంలో



నేడు నేను అద్భుతమైన శక్తిని పొందుతున్నాను'' అన్నారు. స్వాతంత్ర్యం లభించి 75 ఏళ్ళు అవుతున్న సందర్భంగా అమృత మహోత్సవాలను దేశం జరుపుకుంటోందన్నారు. అటువంటి సమయంలో జరుగుతున్న ఈ సంబరాలు చాలా ప్రత్యేకమైనవని తెలిపారు. కరియప్ప మైదానంలో తాను అటువంటి ఉత్తేజాన్ని చూస్తున్నానని తెలిపారు. సిక్కు కేడెట్ తలపాగాతో మోదీ...ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్‌సిసి (నేషనల్ కేడెట్ కాప్స్) ర్యాలీలో సిక్కు కేడెట్ తలపాగాను ధరించారు. ఎర్రని ఈకలతో అలంకరించిన రైఫిల్-గ్రీన్ తలపాగాను ధరించారు. కేడెట్ల కవాతును సమీక్షించి, గార్డ్ ఆఫ్ ఆనర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉత్తమ కేడెట్లకు పతకాలు, బ్యాటన్లను బహూకరించారు. ఆ రెండు రాష్ట్రాల సంప్రదాయాలతో...స్వాతంత్ర్య దినోత్సవాలు, గణతంత్ర దినోత్సవాల్లో ప్రధాని మోదీ ధరించే తలపాగాలు గొప్పగా ప్రచారమవుతున్నాయి. (మిగతా 2లో..)

## మార్చ్ చివరి వారంలో తెలంగాణలో
## మాక్ అసెంబ్లీ: కటికల శివ భాగ్యారావు

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : బహుజనుల రాజ్యాధికారం కొరకు కృషి చేస్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆంధ్రప్రదేశ్ లో ఈనెల జనవరి 26న నిర్వహించిన మాక్ అసెంబ్లీకి బహుజనులు బ్రహ్మరథం పట్టారు అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం లో కూడా ఫిబ్రవరి 27 న మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్నట్లు మొదట నిర్ణయిం చినా కోవిడ్ పరిస్థితుల దృష్ట్యా దానిని మార్చ్ చివరి వారంలో జరపనున్నట్లు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కేంద్ర కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. స్నేహా సంస్థల కేంద్ర కార్యాలయం హైదరాబాద్ లో జరిగిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తెలంగాణ విభాగం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మాక్ అసెంబ్లీ లో కూడా (మిగతా 2లో..)











## మూడు రాజధానుల పిటిషన్లపై హైకోర్టులో విచారణ

అమరావతి: రాష్ట్రానికి మూడు రాజధానుల పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. మూడు రాజధానుల బిల్లులను వ్యతిరేకిస్తూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రభుత్వం చట్టాలను ఉపసంహరించుకున్నా మళ్లీ ప్రవేశ పెడతామని పేర్కొనడంతో విచారణ కొనసాగించాలని న్యాయవాదులు కోరారు. (మిగతా 2లో..)

## వైఎస్ జగన్ సమక్షంలో అమూల్‌తో ఎంవోయూ



అమరావతి: సహకార డెయిరీ రంగంలో అంతర్జాతీయ కీర్తినార్జించిన 'అమూల్' సంస్థ ద్వారా రాష్ట్రంలోని అంగన్‌వాడీలకు ఇకపై ఏపీలోనే తయారైన పాలు, బాలామృతాన్ని పూర్తిస్థాయిలో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. అందులో భాగంగానే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం శుక్రవారం అమూల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 'ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. అనంతపురం జిల్లాలోని 85 గ్రామాల్లో జగనన్న పాలవెల్లువకు అమూల్ శ్రీకారం చుడుతోంది. ఇది మంచి పరిణామం. వ్యవసాయానికి పాడి రైతులు తోడైతేనే గిట్టుబాటు ధర లభిస్తుంది. అమూల్ దేశంలోనే నెంబర్ వన్ సంస్థ. పాలు పోస్తున్న అక్కచెల్లెమ్మలే అమూల్‌కు యజమానులు. ఇప్పటికే ప్రకాశం, వైఎస్సార్ కడప, చిత్తూరు, గుంటూరు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో జగనన్న పాలవెల్లువ కార్యక్రమం కొనసాగుతోంది. కొత్తగా అనంతపురం జిల్లాలో ప్రారంభిస్తున్నాం. అనంతపురం జిల్లాకు ఇదొక మంచి శుభవార్త. పాడి రైతుకు లీటర్‌కు రూ. 5-20వరకు అదనపు ఆదాయం వస్తోంది. రాష్ట్రంలో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌లు ఏర్పాటు చేస్తున్నాం. అమూల్ వచ్చిన తర్వాత ప్రైవేట్ కంపెనీలు రేటు పెంచక తప్పని పరిస్థితి ఏర్పడింది. పాల సేకరణలో జరిగే మోసాలపై ప్రత్యేక దృష్టి సారించాం' అని సీఎం జగన్ అన్నారు.

# ఇప్పుడు మాట మార్చడం సరికాదు..

### ఉద్యోగ సంఘాల తీరుపై సజ్జల కామెంట్స్..

అమరావతి: పీఆర్సీ వ్యవహారం, ఉద్యోగుల ఆందోళనలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి చిట్ చాట్ చేశారు. కొత్త పీఆర్సీ ప్రకారమే ఉద్యోగులకు జనవరి నెల వేతనాలు చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలకు, ఉద్యోగ సంఘ నాయకులు పెట్టిన మూడు డిమాండ్లకు ఏ సంబంధం లేదని అన్నారు. ముఖ్యమైన హెచ్‌ఆర్ఏ సవరణ అంశాన్ని ఉద్యోగ సంఘాలు ప్రస్తావించటం లేదని సజ్జల పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాలు మంత్రుల కమిటీతో చర్చలకు వస్తే పాత జీతాలు వేసే అంశాన్ని కూడా ప్రభుత్వం



పరిశీలించి ఉండేదన్నారు సజ్జల రామకృష్ణా రెడ్డి. కొత్త పేస్కేళ్లతో వేతన బిల్లులను రూపొందిస్తున్న డీడీఓలను పనిచేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారని ఉద్యోగ సంఘాలపై సజ్జల అసంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్‌ఆర్ఏ శ్లాబులపై నష్టం జరుగుతుందని ఉద్యోగ సంఘాలు భావిస్తే దానిపై చర్చించడానికి మంత్రుల కమిటీ సిద్ధమేనని సజ్జల తెలిపారు. ఉద్యోగ సంఘాల కంటే ఎక్కువే ఉద్యోగుల బాగోగుల గురించి ప్రభుత్వం ఆలోచించిందని, పదే పదే చర్చలకు రావాలని ఉద్యోగ సంఘాలను పిలిచి మాట్లాడామని ఆయన అన్నారు. ఆర్థిక సమస్యల కారణంగా ఒకటీ రెండు అంశాలపైనే దృష్టి పెట్టాలని ఉద్యోగ సంఘాలకు ముందే చెప్పామన్నారు. ప్రాధాన్యత దృష్ట్యా ఫిట్మెంట్ పై నిర్ణయమే కీలకమని ఉద్యోగ సంఘాలు చెప్పాయన్నారు. ఇప్పుడు మాటమార్చి మరోలా వ్యవహరించటం సరికాదని ఉద్యోగుల తీరుపై సజ్జల అసంతృప్తి వ్యక్తం చేశారు.



# 15 జాతీయ న్యాయ విశ్వ విద్యాలయాలలో ఎస్సీ,ఎస్టీ,బిసిలకు మరో ఆల్ ఇండియా కోటా శూన్యం




15 జాతీయ న్యాయ విశ్వ విద్యాలయాలలో B.A.L.L.B ఆనర్స్, L.L.M అడ్మిషన్స్ సంవత్సరం 2022 - UG:1308, PG: 425 సీట్లలో OBC రిజర్వేషన్ జీరో

ఈ క్రింది జాతీయ న్యాయ విశ్వ విద్యాలయాలలో బిసిలకు ఆల్ ఇండియా కోటా:సున్నా

1.పశ్చిమ బెంగాల్ నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ జ్యురిడిషియల్ సైన్సెస్, కోల్‌కతా

2.నేషనల్ లా యూనివర్సిటీ, జోధ్‌పూర్

3.రాజీవ్ గాంధీ నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ లా, పంజాబ్

4. చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ, పాట్నా

5 నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్, కోహెల్

6.నేషనల్ లా యూనివర్సిటీ, ఒడిశా

7.నేషనల్ లా యూనివర్సిటీ మరియు జ్యుడీషియల్ అకాడమీ, అస్సాం

8.దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ, విశాఖపట్నం,

9.తమిళనాడు నేషనల్ లా స్కూల్, తిరుచిరాపల్లి

10.హిమాచల్ ప్రదేశ్ నేషనల్ లా యూనివర్సిటీ, సిమ్లా

11.ధర్మశాస్త్ర నేషనల్ లా యూనివర్సిటీ, జబల్పూర్

12.డాక్టర్ రామ్ మనోహర్ లోహియా నేషనల్ లా యూనివర్సిటీ, లక్నో (RMLNLU)

%13.మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ, ముంబై

14.మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ, నాగ్‌పూర్

15.మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ, ఔరంగాబాద్

కేవలం 3 జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలలో: గాంధీనగర్ (గుజరాజాత్), రాంచీ మరియు సోనేపట్‌లు OBCలకు 27% రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. 5 జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు: రాయ్‌పూర్ (12.9%), భోపాల్ (14%), బెంగళూరు (16.2%), నల్సార్, హైదరాబాద్ (18%) మరియు ఢిల్లీ (22%)OBCలకు తక్కువ శాతాన్ని అందిస్తున్నాయి.

గౌరవనీయులైన ఎంపీలు తిరు.టి.ఆర్.బాలు, తిరు.పి.విల్సన్ NLUSలో OBC రిజర్వేషన్ అమలు కోసం సంబంధిత మంత్రులకు లేఖలు రాశారు. CEI చట్టం, 2006, NCBC ఆదేశాలు (జూన్ 2019) మరియు UGC మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, ఈ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు ఆ ఆదేశాలను ధిక్కరిస్తూ OBCల రాజ్యాంగ హక్కును నిరాకరిస్తున్నాయి. OBCలకు 27% రిజర్వేషన్‌ను అమలు చేయండిలి

లిప్రమాదంలో జాతీయ సామాజిక న్యాయం.తొమ్మిది జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలలో B.A.L.L.B, Hons,L.L.M అడ్మిషన్స్ లో, ఆల్ ఇండియా కోటాలో సుమారు: UG: 1308, PG: 425 సీట్లలలో SC/ST రిజర్వేషన్ జీరో

లిఈ క్రింది జాతీయ న్యాయ విశ్వ విద్యాలయాలలో ఎస్సీఎస్టీలకు ఆల్ ఇండియా కోటా:0

1.చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ, పాట్నా.

2.నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ అడ్వాన్స్‌డ్ లీగల్ స్టడీస్, కోహెల్.

3.నేషనల్ లా యూనివర్సిటీ మరియు జ్యుడీషియల్ అకాడమీ, అస్సాం.

4.దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ, విశాఖపట్నం, ఏపీ.

%5.ధర్మశాస్త్ర నేషనల్ లా యూనివర్సిటీ, జబల్పూర్.

6.డాక్టర్ రామ్ మనోహర్ లోహియా నేషనల్ లా యూనివర్సిటీ, లక్నో (RMLNLU).

%7.మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ, ముంబై.

8.మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ, నాగ్‌పూర్.

9.మహారాష్ట్ర నేషనల్ లా యూనివర్సిటీ, ఔరంగాబాద్.

ఏ జాతులైయితే తమ ఓటు తాము తమ వేసి కొనటం, మర్చిపోతారో వారు నిరంతరం పీడిత కులాలుగానే జీవించవలసి వస్తుంది. ప్రస్తుత పార్లమెంటులో ఎస్సీ ఎస్టీలకు సంబంధించి నికరంగా, మొత్తం 131 సీట్లు (24.03%) షెడ్యూల్డ్ కులాల (84) మరియు షెడ్యూల్డ్ తెగల (47) ప్రతినిధులకు రిజర్వ్ చేయబడ్డాయి. సుమారుగా ఓబిసిల నుండి150 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. 545 పార్లమెంట్ సభ్యులలో మెజారిటీ బీసీ ఎస్సీ ఎస్టీలు ఉన్నప్పటికీ, ప్రాతినిధ్యానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను కూడా చట్టసభల్లో ప్రస్తావించక పోవడం వల్లనే ఇంత దారుణం జరుగుతుంది. ఇంతే అప్రజాస్వామ్యం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాలలో కూడా జరుగుతుంది.

మొత్తంగా న్యాయవ్యవస్థలో ప్రాతినిధ్యం అనేది బీసీ ఎస్సీ ఎస్టీలకు ఇవ్వక పోవడం వలన న్యాయము అంగట్లో సరుకుగా మారింది. ప్రతి చిన్న విషయంపైన సామాజిక పోరాటాలు చేసి సాధించాల్సిన దుస్థితి ఈ బ్రాహ్మణీయ ప్రజాప్రతినిధులు వలన ఏర్పడింది. ఓటు రాజకీయాలు నేర్చుకోనంత కాలం, మార్చుకోనంత కాలం, అమలు చేసుకొనంత కాలం ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతూనే ఉంటుంది.

**బేతాళ సుదర్శనం**
**రాష్ట్ర అధ్యక్షులు, భారతీయ బౌద్ధ మహాసభ, సమతా సైనిక్ దళ్, ఆలిండియా దళిత రైట్స్ ఫోరమ్.**

## సోదా వెంకట్రావు కుటుంబాన్ని పరామర్శించిన మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట:(ప్రజా పాలన)రేణంగివరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మన పట్టణానికి చెందిన సోదావెంకట్రావు, వారి కుమారుడు ప్రసన్న మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకొని పండరీపురం దగ్గర గల వారి నివాసానికి వెళ్ళి వారి పార్థీవ దేహాలకు నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేరా. లింకన్,జిల్లా యస్.సి. సెల్ ప్రధాన కార్యదర్శి గోపతోటి జాన్, పార్టీ నాయకులు షేక్. సాలెహో, ఘంటా. హరికృష్ణలు ఉన్నారు.

## జిల్లాకేంద్రం మార్పుపై దళితనేతల వినతిపత్రం



నరసాపురం, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న జిల్లాకు నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని, అదేవిధంగా అమలాపురం జిల్లాకు అంబేద్కర్ జిల్లాగా పేరు పెట్టాలని దీనిని ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ శుక్రవారం నరసాపురం నియోజకవర్గ దళిత నాయకులు శాసనమండలి ఛైర్మన్ కోయ్యే మోషేన్ రాజును కలసి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నరసాపురం ఎంపీపీ జేవిఆర్ నల్లి, ఏఎంసీ ఛైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్ కెనడి, ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న, 26వ వార్డు కౌన్సిలర్ జిల్లెళ్ల దిలీప్ కుమార్, రాష్ట్ర ఎస్సిసెల్ కార్యదర్శి వంగలపూడి యేషయ, మండల ఎస్సిసెల్ అధ్యక్షులు కాకిలేటి ఆనంద్ కుమార్, ఏఎంసి మాజీ చైర్మన్ దొండపాటి స్వాములు, న్యాయవాది సోడదాసి శ్రీధర్, పాలపర్తి బోస్, మొగల్తూరు గ్రామ సర్పంచ్ పడవల మేరీసత్యనారాయణ, వర్ధనపు యేసురత్నం, వర్ధనపు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చ్ చివరి వారంలో తెలంగాణలో మాక్ అసెంబ్లీ: కటికల శివ భాగ్యారావు

**(మొదటి పేజీ తరువాయి)**

పెద్దన్న పాత్ర పోషించేది బీసీలేనని,బిసి నాయకుడినే ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు త్వరలోనే అభ్యర్థి పేరును కూడా తెలియజేస్తామన్నారు పూర్తి వివరాలు త్వరలోనే తెలుపుతామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.శివబాగ్యారావు నేషనల్ కన్వీనర్ పార్స్, డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ టిఎస్ పార్స్ ఇంచార్జి ఎన్.కోటేశ్వర్ రావు సిడబ్ల్యూసి మెంబర్, ప్రొఫెసర్ ఆర్.శ్యాంసుందర్ సిడబ్ల్యూసి మెంబర్, డా. ఎన్.వెంకటేశ్వర్లు సిడబ్ల్యూసి మెంబర్, కోలా జనార్ధన్ సిడబ్ల్యూసి మెంబర్, నర్సింహ ఆర్ఎస్ఓ సిడబ్ల్యూసి మెంబర్, ప్రొఫెసర్ రవిప్రసాద్ సిడబ్ల్యూసి మెంబర్,శ్రీనివాస్‌యాదవ్ అడ్వకేట్ సిడబ్ల్యూసి మెంబర్,ఇ.భీమారావు, రఘునందన్ బిసి లీడర్, నరసింహ పార్స్ మెంబర్, డా.సుధాకర్, కెన్నిబాబు డైరెక్టర్ ఏటివి, ఎన్.సత్యనారాయణ డైరెక్టర్ ఏటివి, సిడబ్ల్యూసి మెంబర్ అజయ్ మరియు రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## "నేనున్నా మీకోసం"కార్యక్రమం "పేట" నియోజకవర్గంలో ఫిబ్రవరి ఒకటిన ప్రారంభం..నవతరంపార్టీ జాతీయ అధ్యక్షులు రావుసుబ్రహ్మణ్యం



చిలకలూరిపేట:(ప్రజా పాలన)నవతరంపార్టీ ఆధ్వర్యంలో చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని అన్నీ గ్రామాల్లో,అన్నీ పట్టణంలోని వార్డుల్లో జాతీయ అధ్యక్షులు రావుసుబ్రహ్మణ్యం "నేనున్నా మీకోసం"అంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పర్యటించనున్నారు. సమస్యలు పరిష్కరించాలని అన్నీ శాఖల అధికారులతో మాట్లాడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను జిల్లా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారు.ప్రజలను చైతన్య పరచి వారికి చట్టప్రకారం దరఖాస్తులు చేయడం గురించి అవగాహన కల్పిస్తారు.పథకాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహారం చేస్తున్న అధికారులుతో మాట్లాడి ప్రజలకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు.ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటామని తెలిపారు.రాష్ట్రంలో అన్నీ నియోజకవర్గాల్లో నవతరంపార్టీ నేనున్నా మీకోసం కార్యక్రమం నిర్వహిస్తుంది అని, ముందుగా చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో ప్రారంభిస్తున్నామని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ బి.సి.విద్యుత్. ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరి క్యాలెండర్ అవిష్కరణ



విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ బిసి విద్యుత్ ఉద్యోగుల డైరి క్యాలెండర్ ను ఏ పి ఈ ఆర్ సి కమిషన్ చైర్మన్ జస్టిస్ సి . వి. నాగార్జున రెడ్డి అవిష్కరించారు.శుక్రవారం విశాఖ పట్నం ఓ ప్రైవేట్ హెూటల్ లో ఆంధ్ర ప్రదేశ్ (రికగ్న. No 651/ 2020 ) విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంగం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం న కు ముఖ్య అతిధి గా హాజరయ్యారు.ఈ కార్యక్రమములో చైర్మన్ తో పాటు ఎ.పి.ఈ.ఆర్ .సి.మెంబర్ టాకూరు రాంసింగ్ , ఎపిసిపిడిసియల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జే. పద్మ జనార్ధనరెడ్డి , ఏపి ఈ పి డి సి యల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కే .సంతోష్ రావు, ప్రిసైడింగ్ ఆఫీసర్‌లాండ్ ఆక్వేషన్ రిహబిలేషన్ మరియు రిసెటిల్మెంట్ ఆథారిటి యూ.సత్యారావు ఆంధ్ర ప్రదేశ్ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంగం రాష్ట్ర అద్యక్షు లు పోలాకి శ్రీనివాసరావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కోసెట్టి అప్పారావు , రాష్ట్ర కోశాధికారి సనపల వెంకటరావు ,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, రవి శంకర్, ఎ.పి.ఈ.పి.డి.సి.ఎల్ కంపెనీ ప్రెసి డెంట్ కే .సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గ్రంధికి అభినందనలు



భీమవరం, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) :జిల్లాల పునర్విభజనలో భాగంగా భీమవరం పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో స్థానిక చాంబర్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ను కలిసి అభినందనలు తెలిపారు. భీమవరం పట్టణం జిల్లా కేంద్రంగా ప్రకటించిన నేపథ్యంలో రానున్న రోజుల్లో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలుగా ఆలోచించి భీమవరం పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ఎంపిక చేశారని ఈ సందర్భంగా ఆయనకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ అధ్యక్షులు మానేపల్లి సూర్యనారాయణ గుప్త, మేళం దుర్గాప్రసాద్, చంద్రజి తదితరులు పాల్గొన్నారు.

# ఇక జమిలీ ఎన్నికల అడుగులేనా..?

**(మొదటి పేజీ తరువాయి)**

క్రితంసారి ఎన్నికల్లో కేసీఆర్ దాదాపు ఏడాది కాలాన్ని కోల్పోయి తెలంగాణను ముందస్తు ఎన్నికల్లోకి దించడానికి ఇదే భయం కారణమన్న వ్యాఖ్యానాలున్నాయి. అప్పుడు జమిలి కాకపోయినా.. కేసీఆర్ ముందస్తుకు వెళ్లారంటే ఇక జమిలి గనక ఖాయమైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. బీజేపీయేతర పార్టీలకు పట్టుకున్న భయం కూడా ఇదేనంటున్నారు విశ్లేషకులు. మరి జమిలి అనగానే సరిపోతుందా.. అది అంత సులభమా? అంటే కానే కాదు. దేశానికి స్వతంత్రం వచ్చిన తొలినాళ్లలో జమిలిగానే ఎన్నికలు జరిగాయి. ఖర్చులు తగ్గడానికి, అభివృద్ధి పనులు ఆగకుండా ఉండడానికి ఇప్పుడు కూడా అదే మంచిదన్న అభిప్రాయాలున్నా.. ఆచరణలో అందుకు ఇబ్బందికరంగా మారిన అంశాలెన్నో ఉన్నాయి. వివిధ రాష్ట్రాలకుండే పాలనాకాలం వేర్వేరుగా ఉండడం దగ్గర నుంచి ఒకవేళ దేశమంతా జమిలికి వెళ్లి రాష్ట్రాల అసెంబ్లీలు, కేంద్ర ప్రభుత్వం ఒకేసారి కొలువుదీరినా ఏదైనా రాష్ట్రంలో ఏదైనా కారణం చేత ప్రభుత్వం బర్తరఫ్ అయితేనో, రాష్ట్రపతి పాలన వస్తేనో మళ్లీ ఎలక్షన్ కు వెళ్లాల్సి ఉంటుంది. మరి అలాంటప్పుడు జమిలి ఏ విధంగా సక్సెస్ అవుతుందన్నది ఓ ముఖ్యాంశం. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే రాజ్యాంగాన్ని సవరించాల్సి ఉంది. రాజ్యాంగంలోని 352, 356, 360 ఆర్టికల్స్ ద్వారా విచక్షణాధికారాలు కేంద్రానికి సంక్రమించాయి. అలాంటివాటిని ముందుగా సవరించాల్సి ఉంటుంది. అదే జరిగితే రాష్ట్రాలకుండే ఫెడరల్ పవర్స్ కూడా ఎంతో కొంత దెబ్బ తింటాయన్న అభిప్రాయాలు కూడా లేకపోలేదు. మరి ఈ పరిస్థితుల్లో తేనెతుట్టె లాంటి అంశాన్ని మోడీ కదిలిస్తే ఎలాంటి రియాక్షన్స్ వస్తాయి.. అవి ఏ మేరకు మంచి ఫలితాలిస్తాయన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. అందుకే మోడీ తెలివిగా జమిలి మీద విస్తృతంగా చర్చించాలంటూ జనాన్నినెమ్మదిగా ఆ వైపు ఆలోచింపజేస్తున్నారని, అలా సమయం చూసుకొని జమిలిని ప్రకటించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్న అభిప్రాయాలున్నాయి. మరి మోడీ ఏం చేస్తారో ప్రస్తుతం ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయ్యాక ఏం జరుగుతుందో చూడాల్సి ఉంది.

## సహచరుల సమిష్టి కృషితోనే అవార్డులు



భీమవరం, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) :73వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్.కార్తికేయమిశ్రా చేతులమీదగా ఉత్తమ సేవలకు గాను అవార్డును అందుకున్న భీమవరం తహసిల్దార్ ఏ.వి రమణరావు, గతంలో తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేసి ప్రస్తుతం మొగల్తూరు మండల రెవెన్యూ ఇనస్పెక్టర్ గా పనిచేస్తున్న శిరీషలను శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గ్రంధి పవన్ కుమార్ ఆధ్వర్యములో కార్యాలయ సిబ్బంది, వీఆర్వో లు, వి.ఆర్.ఏలు, గ్రామ సర్వేయర్లు మరియు రేషన్ డీలర్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఏ.వీ.రమణ రావు మాట్లాడుతూ అందరి సమిష్టికృషితోనే అవార్డు అందుకున్నానని సహెూద్యోగుల సహకారంతోనే ఇప్పటి వరకు ఆరు అవార్డులు పొందానని కిందిస్థాయి నుంచి పైకి రావడం వల్ల ఉద్యోగులు కష్టసుఖాలు తెలుస్తాయని కరోనా కష్ట సమయంలో ఉద్యోగులు సంపూర్ణంగా పని చేశారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా లాకలెక్టర్ కు భీమవరం ఉద్యోగుల సంఘం నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో రిటైర్డ్ తహశీల్దార్ కృష్ణాజీ , సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, లైన్స్ క్లబ్ సభ్యులు నరహరిశెట్టి కృష్ణ, డి.టి. గ్రంధి పవన్, సి.ఎస్.డి.టి సోమేశ్వరరావు, ఆర్.ఐ. ఆదిమూర్తి నాయుడు, కార్యాలయ సిబ్బంది మరియు డీలర్స్ అసోసియేషన్ సభ్యులు అవార్డు పొందినవారి సేవలను కొనియాడి, అభినందనలు తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీతలు ఎమ్మార్వో రమణరావు, మొగల్తూరు ఆర్ ఐ. శిరీషలను ఘనంగా సత్కరించారు.

## నరసరావుపేట జిల్లాకు గుర్రం జాషువా పేరు పెట్టాలి



చిలకలూరిపేట (ప్రజా పాలన)జిల్లాల పునర్విభజనలో భాగంగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న నరసరావు పేట జిల్లాకు మహాకవి గుఱ్ఱం జాషువా పేరు నామకరణం చేయాలని మహాకవి గుఱ్ఱం జాషువా సిద్ధాంత భూమిక సభ్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం చిలకలూరిపేట ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధాంత భూమిక కార్య దర్శి దార్ల బుజ్జిబాబు మాట్లాడుతూ తెలుగుభాష కీర్తిని ఖండతరాలకు వ్యాపింపజేసిన కవి దిగ్గజం, కవి కోకిల, నవయుగ కవి చక్రవర్తి గుఱ్ఱం జాషువా అన్నారు. ఆయన పుట్టిన ప్రాంతం వినుకొండ కాబట్టి వినుకొండ ఉన్న నరసరావుపేట జిల్లాను గుఱ్ఱం జాషువా జిల్లాగా పేరు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంత భూమిక అద్యక్షులు దారా కొండయ్య, చుక్క విన్సెంట్ పాల్, షేక్ జబ్బార్, ఎన్. ఎస్.యు.ఐ. సభ్యులు తదితరులు ఉన్నారు.

# దేశం పట్ల బాధ్యతల నిర్వహణలో .. ఎన్‌సిసి శిక్షణ ఉపయోగపడుతోంది : మోదీ

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ ఏడాది గణతంత్ర దినోత్సవాల్లో ఉత్తరాఖండ్ సంప్రదాయ తలపాగాను ధరించారు. ఆ రాష్ట్ర పుష్పం బ్రహ్మకమలం చిత్రంతో కూడిన ఈ తలపాగా ఆకర్షణీయంగా కనిపించింది. అదేవిధంగా మణిపూర్‌లో ప్రసిద్ధమైన అంగ వస్త్రాన్ని కూడా ధరించారు. ఈ రెండు రాష్ట్రాల్లోనూ శాసన సభ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే.

## మూడు రాజధానుల పిటిషన్లపై హైకోర్టులో విచారణ

**(మొదటి పేజీ తరువాయి)**

పిటీషన్లలో ఏ అంశాల పై విచారణ కొనసాగించాలో అఫిడవిట్‌లు దాఖలు చేయాలని గతంలో త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. అఫిడవిట్‌లు దాఖలు చేసి వాదనలను న్యాయవాదులు వినిపించారు.సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్ అభివృద్ధి, నిర్మాణం నిలిపివేసిన పనులు కొనసాగించడం, రైతుల ప్లాట్‌లను అభివృద్ధి చేయడం, రాజధాని నుంచి కార్యాలయాల తరలింపు నిలిపివేత అంశాలపై వాదనలను పిటిషనర్ల తరపు న్యాయవాదులు వినిపించారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 2కి హైకోర్టు వాయిదా వేసింది. పిటీషనర్ల తరపున శ్యామ్ దివాన్, రమేష్, జంధ్యాల రవిశంకర్, వాసిరెడ్డి ప్రభునాథ్, అంబటి సుధాకర్ రావు, ఉన్నం మురళీధర్ , కె.ఎస్ మూర్తి, సత్యప్రసాద్ , ప్రసాద్ బాబు, కేఎస్ మూర్తి, ఇంద్రనీల్, తదితరులు వాదించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**47వ డివిజన్ పర్యటనలో టీడీపీ రాష్ట్ర నేత ఆదిరెడ్డి వాసు**



రాజమహేంద్రవరం : ప్రజా పాలన ప్రతినిధి : చెత్తపై పన్ను, అధిక విద్యుత్ బిల్లులు, ఇంటి పై పన్నుల పెంపు ఇలా నానా రకాల పన్నులు వేస్తూ ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్న జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. స్థానిక 47వ డివిజన్లో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఆయన ఆ డివిజన్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు, సీసీ రోడ్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్లో శిధిలమైన రోడ్లు, డ్రైనేజీలకు కనీసం మరమ్మతులు కూడా చేయని పరిస్థితి నెలకొందన్నారు. డ్రైనేజీల్లో కనీసం సిల్టు కూడా తీయడం లేదని, పారిశుధ్య నిర్వహణ కూడా అధ్వాన్నంగా ఉందన్నారు. ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు చేస్తున్న ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేయకపోవడం అన్యాయమన్నారు. పెరిగిన నిత్యావసర ధరల కారణంగా రాష్ట్ర ప్రజలు ఆనందంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారాలంటే మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం రావాల్సిందేనన్నారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలకు విసన కర్రలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు కవులూరి వెంకటరావు, బేసరి చిన్నిల ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో సూరి శెట్టి శ్రీను, శ్యామల, గుంట రాము, బాబ్జి , సురాచారి, మోతా నాగలక్ష్మి, దేవుడు, కొండలరావు, బోనేపల్లి రాంబాబు, సాంబారు ప్రసాద్, డొంక శేషు, చిన రాజు, రవి, ప్రసాద్ లంక రామారావు, తమ్మయ్య, ధర్మరాజు, అప్పలకొండఅధికసంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## శామ్యూల్ రాజ్ ఆరోపణలు నిరాధారం

**– రెవరెండ్ గెడ్డం నెల్సన్ బాబు ఆగ్రహం**



రాజమహేంద్రవరం : ప్రజా పాలన ప్రతినిధి:రెవరెండ్ అక్కాబత్తుల శామ్యూల్ రాజ్ స్వయం ప్రకటిత సినడ్ అధ్యక్షుడని, ఆయన ఆంధ్రా ఎవాంజలికల్ లూథరన్ సంఘం (ఎఇఎల్సి) నిబంధనలకు మేరకు ఎన్నిక కాలేదని శానిటోరియం సెల్మా ఎండర్సన్ మెమోరియల్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ గెడ్డం డేవిడ్ నెల్సన్ బాబు ఆరోపించారు. శాంతి భద్రతల సమస్యల దృష్ట్యా హైకోర్టు ఐఎ నెం. 35 ఆఫ్ 2021 ప్రకారం గుంటూరు ఎఇఎల్సీ కార్యాలయంలోకి వెళ్లవద్దని ఏలియాకు చెప్పిందే తప్ప ఆయన మోడరేటర్ బిషప్ కాదని ఎక్కడా స్పష్టం చేయలేదన్నారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలియా మోడరేటర్ బిషప్ ఎన్నికైన తరువాత ప్రత్యర్థి కొల్లాబత్తుల పరదేశి బాబు హైకోర్టులో కేసి వేసారన్నారు. ఆ వ్యాజ్యంతో సినడ్కు సంబంధం లేదని వెల్లడించారు. శామ్యూల్ రాజు ఆ విషయాలను వక్రీకరించి నిరాధార, అర్థ రహిత ఆరోపణలను ఆయన స్థాయికి మించి చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ఏడాది జూన్ 25వ తేదీన ఇంటిరిమ్ ఆర్డర్ను డిస్మిస్ చేస్తూ ఆంక్షలు ఎత్తివేయడం జరిగిందన్నారు. ఆ తరువాత పరదేశిబాబు, ఏలియాలు అదే ఏడాది అక్టోబర్ 14వ తేదీన ఒప్పందం చేసుకుని కేసులు ఉపసంహరించుకున్నారని తెలిపారు. శామ్యూల్ రాజు, ఆయనతోక బృందం చెవల కృపారావు, చెవల జాన్ మాణిక్యాలరావు, చెవల లూథర్ ఫ్రెడ్రిక్లు అర్థసత్యాలు, అబద్ధాలు. ప్రచారం చేస్తూ విశ్వాసులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తనకు మరొక రెండేళ్లు సర్వీసు ఉందని రిటైర్మెంట్ పొందాననే ప్రచారం సరికాదన్నారు. స్పెషల్ కన్వెన్షన్ ద్వారా ఎన్నికోబడి తన విధులను నిర్వహిస్తున్న రెవ.ఏలియాపై పదే పదే అబద్ధాలు చెబుతున్నారన్నారు. వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నామని వివరించారు. ఎఇఎల్సి నిబంధనల ప్రకారం జనవరి, ఏప్రిల్లో మాత్రమే ఎన్నికలు నిర్వహించాలని, అలా కాకుండా కుటుంబం చేతులో తొత్తుగా మారి నవంబర్లో ఎన్నిక జరిగిందని తానే సినడ్ అధ్యక్షుడినని ఎఇఎల్సిని తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. శానిటోరియం సంఘంలో ఉన్న కొందరు సభ్యులను అడ్డుపెట్టుకుని అల్లర్లు సృష్టించి సంఘస్తుల విశ్వాసాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తే ఊరుకునేది లేదన్నారు. చర్చి స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడటమే తమ లక్ష్యమని తెలిపారు. తనకు రిటైర్మెంట్ వర్తించదని తెలిపారు. సభ్యులు గోడి మోజెస్ మాట్లాడుతూ ఏలియా ఎఇఎస్సి అధ్యక్షుడిగా నిబంధనల మేరకు ఎన్నికయ్యారని, దీన్ని పట్టించుకోకుండా శామ్యూల్ రాజు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎఇఎల్సీకి సంబంధించిన వ్యవహారాన్ని వారు చూసుకుంటారని, సినడ్ అధ్యక్షుడినని చెప్పుకుంటున్న శామ్యూల్ రాజు ఈ విధంగా తప్పుడు ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో చర్చి సభ్యులు కె.స్వరాజ్య లీల, డి.సంగీత,డి.శ్యామల,రిచర్డ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమస్యలు పరిష్కారానికి కృషి

**బీసీ సేన మహిళా విభాగం నూతన కార్యవర్గం సభ్యులు చేరిక**

**బీసీ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్ సాదర ఆహ్వానం**



రాజమహేంద్రవరం ప్రజాపాలన ప్రతినిధి : బీసీ మహిళా సమస్యలు పరిష్కారానికి మహిళా సంఘం బలోపేతం చేస్తున్నట్లు బీసీ సేవ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం బీసీ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్ ఆద్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులు సంఘంలో చేరికలు జరిగాయి. బీసీ సేన రాజమహేంద్రవరం రూరల్ సెక్రటరీగా కదిరిల్లి వాసును, రాజమహేంద్రవరం 10 వార్డు ప్రెసిడెంట్ గా వాడిపోయిన కుమారిని, రాజమహేంద్రవరం 36వ వార్డు ప్రెసిడెంట్ గా పాడమాటి భువవేశ్వరిని, రాజమహేంద్రవరం 38వ వార్డు ప్రెసిడెంట్ గా బళ్ళ వెంకట లక్ష్మిని, బీసీ సేన సంఘ సభ్యుడిగా తుల్లి సూర్య చంద్రరావు లను నూతన కార్యవర్గ సభ్యులుగా బీసీ సేన సంఘం లోకి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బూడిద శరత్ కుమార్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆశయాలు సాధనకు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శొంఠి నాగరాజు ఆదేశాలు మేరకు బీసీ సేనలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బీసీ సేన స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు తీసుకున్న తరువాత బీసీ మహిళలకు పెద్ద పీఠ వేస్తు సంఘంలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బీసీ మహిళల అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని తెలిపారు. బీసీ మహిళలకు గుర్తింపు లేకపోవడంతో వారిని గుర్తింపు ఇచ్చి మహిళా సమస్యల పై పోరాడేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన గౌరవ అధ్యక్షులు తాడి సురేష్ కుమార్, బీసీ మహిళా విభాగం నాయకురాలు తుల్లి పద్మ,బీసీ సంఘం సీనియర్ నాయకురాలు విజ్జవరపు విజయ లక్ష్మీ, సుధాకర్, రమేష్, కిషోర్, శ్రీ నివాస్ , వెంకట రావు , రాంబాబు, విజయ కుమార్, శేఖర్ బాబు, నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తపేట కేంద్రంగా రెవిన్యూ డివిజను ఏర్పాటు చేయాలి: ముత్యాల బాబ్జి



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో కొత్తగా 26 జిల్లాలుతో పాటు 13 రెవిన్యూ డివిజనులను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నోటిఫికేషను విడుదల చేసింది.. తూర్పు గోదావరి జిల్లాను 3 జిల్లాలుగా ఏర్పాటు చేయడంతో పాటు ఏజన్సీ ప్రాంతాన్ని పాడేరు కేంద్రంగా ఏర్పాటైన జిల్లాలో కలిపింది. జిల్లాలో ఒక్క రెవిన్యూ డివిజన్ కొత్తగా ఏర్పాటు చేయలేదు.జిల్లాలో కోనసిమలో కొత్తగా ఒక రెవిన్యూ డివిజను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉందిలి. కోనసిమలో అమలాపురం తరువాత ఎక్కువ జనాభా కలిగిన కొత్తపేటలో రెవెన్యూ డివిజను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంది.. బ్రిటిష్ కాలంలోనే కొత్తపేట ఫిరక్కా, ఠానాగా పలు కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయి. స్వాతంత్ర్యం అనంతరం కొత్తపేట తాలూకా కేంద్రంగా. నియోజకవర్గం కేంద్రంగా ఉందని,మున్సిఫ్ కోర్టు.సబ్ కోర్టు.తాలూకా ఆసుపత్రి వంటి ప్రధాన కార్యాలయాలు కొత్తపేట కేంద్రంగా పని చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం కొత్తపేటలో కొత్తగా రెవిన్యూ డివిజను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించి ఆ దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నామని పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిది ముత్యాల బాబ్జి తెలిపారు.

## అంధులకు అక్షర లోకాన్ని చూపించిన వ్యక్తి లూయిస్ బ్రెయిలీ: చందన నాగేశ్వర్



రాజమండ్రి రూరల్ ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక రూరల్ మండలం హుకుంపేట డి–బ్లాక్ నందు అమ్మ అంధ, వికలాంగుల, అనాథుల ఆశ్రమం వారి ఆధ్వర్యంలో నందు శుక్రువారం నాడు లూయిస్ బ్రెయిలీ జయంతి వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బ్రెయిలీ జయంతిని అంధుల దినంగా నిర్వహించడం పరిపాటి. ఈ సందర్భంగా అమ్మ అంధ, వికలాంగుల, అనాథుల ఆశ్రమం కేంద్రంలో జరిగిన కార్యక్రమనికి రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.చందన నాగేశ్వర్ మాట్లాడుతూ అంధుల స్ఫూర్తి ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని పేర్కొన్నారు. బ్రెయిలీ 213వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లూయిబ్రెయిలీ స్వశక్తి, పట్టు దలతో అంధులు చదివేందుకు బ్రెయిల్ లిపి తయారు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలోఅమ్మ అంధ, వికలాంగుల, అనాథుల ఆశ్రమం సభ్యులు జి. చిట్టిబాబు, సురేంద్ర,దుర్గ ప్రసాద్,దుర్గయ్య, హుక్కంపేట–డి బ్లాక్, శాటిలైట్ సిటీ వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రచారంలో ఐటీడీపీ నేతలు క్రియాశీలకంగా వ్యవహరించాలి:

**రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు**



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి :కొత్తపేట నియోజకవర్గం ఐటీడీపీ కమిటీలు ఎంపిక పూర్తి అయ్యింది..నియోజకవర్గం కమిటీతో పాటు ఆత్రేయపురం,రావులపాలెం, ఆలమూరు,కొత్తపేట మండలాల కమిటీలను ఎంపిక చేశారు..ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఐటీడీపీ సభ్యులు పార్టీ నిర్దేశిత లక్ష్యాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని కోరారు...కమిటీ ప్రతులను అమలాపురం పార్లమెంటు ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి దాట్ల రాకేష్ వర్మ కు అందించారు.

## ఫిలాంత్రోఫిక్ సొసైటీ సేవలు అభినందనీయం

**వైస్సార్ సీపీ రూరల్ కొ ఆర్డినేటర్ చందన నాగేశ్వర్**



రాజమహేంద్రవరం రూరల్ ప్రజా పాలన ప్రతినిధి :ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బొమ్మూరులోని ఇవాంజిలికల్ కుష్టు వ్యాధిగ్రస్తుల పునరావాస కేంద్రంలోని రోగులకు ఇంగ్లీషు మందులను వైస్సార్ సిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ముఖ్య అతిథిగా విచ్చేసి అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమవంతుగా సమాజానికి ఎంతోకొంత సేవ చెయ్యాలని, ఫిలాంత్రోఫిక్ సొసైటీ ద్వారా చేస్తున్న సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెయ్యల రాజేష్, వైస్సార్ సిపి నాయకులు మత్సెటి శివ,ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు అద్దంకి రాజా యోనా,నర్సులు కొల్లపు మెర్సీ, టి.విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికాసానికి క్రీడలు దోహదం

**ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం ఘనంగా జక్కంపూడి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి**

రాజమహేంద్రవరం ప్రజా పాలన ప్రతినిధి : జాతీయ సమైక్యత భావాన్ని



పెంపొందించడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యురాలు శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి పేర్కొన్నారు.శుక్రవారం నాడు రాజమహేంద్రవరం స్థానిక ఆర్ట్స్ కాలేజీ నందు నిర్వహిస్తున్న జక్కంపూడి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణతో పాటు గెలుపోటములను సమానంగా స్వీకరించే ఆత్మస్థైర్యం అలవడుతుందన్నారు.మానసిక,శారీరక వికాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.రాజమహేంద్రవరం మొదటి నుంచి క్రీడలకు పుట్టినిల్లు అని ఇక్కడ ఫుట్ బాల్ వంటి క్రీడలలో జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన వారున్నారని ఆమె తెలియజేశారు.నేడు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ కి ఎంతో ఆదరణ లభిస్తుందని అందులో భాగంగానే రాజమహేంద్రవరంలో జక్కంపూడి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రతి ఏడాది ఎంతో ఘనంగా జక్కంపూడి రాజా,గణేష్, వారిసన్నిహితులు నిర్వహిస్తున్నారన్నారు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే జక్కంపూడి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ చేపట్టడం జరిగిందన్నారు.ఐపీఎల్ మాదిరిగానే జక్కంపూడి ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నామని ఈ టోర్నమెంట్ లో మిగతా రాష్ట్రాల నుండి 16 టీంలు పాల్గొంటున్నాయని గెలుపొందిన టీమ్ కి లక్ష రూపాయల బహుమతి,రనర్స్ టీమ్ కు 50 వేల రూపాయల బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు.రాజమహేంద్రవరంలో కూడా మహిళా క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా రానున్న రోజుల్లో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చూడతమన్నారు.ఈ కార్యక్రమంలో పంతం కొండలరావు, ఉప్పులూరి సత్యనారాయణ,నక్కా నగేష్ తదితరులు పాల్గొన్నారు.


SNEHA CLUB | SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 29, జనవరి 2022


## యు.పి ఎన్నికల సిత్రాలు

ఉదర పోషణార్థం బహుకృత వేషాలు అన్నట్లుగా అధికారం కోసం పార్టీలు, నేతలు ఎన్ని మాటలు చెబుతున్నారో కదా! తాము అధికారంలోకి వస్తే ఆవు పేడ కొనుగోలు చేస్తామని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ రైతులకు వాగ్దానం చేసింది. ఆవు రాజకీయంలో ఇదో కొత్త కోణం. తమ పార్టీ అధికారంలో ఉన్న చత్తీస్‌గఢ్‌లో ఇప్పటికే ఈ పథకాన్ని అమలు జరుపుతున్నామని, తమను ఎన్నుకుంటే ఉత్తర ప్రదేశ్‌లో కూడా అమలు చేస్తామని చెప్పింది. అవినీతి, అక్రమాలను అంతం చేసేందుకు కృష్ణుడే నరేంద్ర మోడీ అవతారంలో జన్మించారని ఉత్తర ప్రదేశ్ బిజెపి మంత్రి ఒకరు చెప్పారు. తనకు కృష్ణుడు ప్రతిరోజూ కలలోకి వచ్చి ఉత్తర ప్రదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటూ పోరు పెడుతున్నట్లు సమాజ్‌వాది నేత అఖిలేష్ యాదవ్ చెప్పారు. ఎన్నికలు భలే వినోదాన్ని కలిగిస్తాయి కదా! గోబర్ ధన్ న్యాయ యోజన పథకం కింద కిలో రు. 1.50 వంతున ఆవు పేడ కొని సేంద్రియ ఎరువులను తయారు చేసి రైతులకు అందచేస్తామని గతేడాది జులైలో చత్తీస్‌గఢ్ ప్రభుత్వం ప్రకటించింది. ఇది ఆచరణ సాధ్యం కాదని ప్రతిపక్ష బిజెపి అప్పుడు విమర్శించింది. అదే పార్టీకి చెందిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తమ ప్రభుత్వం ఆవుపేడను సేకరించి ఎరువులు, ఇతర ఉత్పత్తుల తయారీ తలపెట్టినట్లు గతేడాది నవంబరులో ప్రకటించారు. అంతే కాదు. పశువులకు సుస్తీ చేసినపుడు 109 నంబరుకు ఫోన్ చేస్తే వైద్యులు ఇంటికి వచ్చి చికిత్స చేస్తారని కూడా ప్రకటించారు. పశువుల పేడతో ఎరువును రైతులు తయారు చేసుకోవటం కొత్తేమీ కాదు. ఆవు పేరు జోడించటమే గమనించాల్సిన అంశం. ఆవు, ఎద్దు, దున్న, గేదె-బర్రెలకు పెట్టే మేత అంతా ఒకటే, అవి వేసే పేడ సేమ్ టు సేమ్. పాలివ్వటం ఆగిపోయిన ఆవులను రైతులు వదలివేస్తున్నారని, అవి వేసే పేడను ప్రభుత్వానికి అమ్మి సొమ్ము చేసుకోవాలని చత్తీస్‌గఢ్ సి.ఎం భూపేష్ భాగెల్ చెప్పారు. వాటికి పెట్టే మేత, నిర్వహణ ఖర్చుకు తగ్గ ఆదాయం పేడ అమ్మకం ద్వారా వస్తుందా అన్నదే సమస్య. రాష్ట్రంలో రైతులెవరూ పేడ అమ్మరని బిజెపి మాజీ మంత్రి అజయ చక్రధర్ అన్నారు. డిసెంబరు నాటికి రెండు లక్షల మంది రైతుల నుంచి 59 లక్షల క్వింటాళ్ల (రూ. 114 కోట్ల ) ఆవు పేడను కొనుగోలు చేసినట్లు, పది లక్షల క్వింటాళ్ల వర్మీ కంపోస్టు తయారు చేసినట్లు ప్రభుత్వం చెబుతోంది. కాంగ్రెస్ అవినీతిని అంతమొందించేందుకు, ఆ పార్టీ నాశనం చేసిన సంస్కృతి పరిరక్షణకు కృష్ణుడు నరేంద్ర మోడీ అవతారమెత్తి జన్మించినట్లు ఉత్తర ప్రదేశ్ వ్యవసాయ మంత్రి కమల్ పటేల్ చెప్పారు. భారత్‌కు ముప్పు తలెత్తినపుడల్లా భగవంతుడు ఏదో ఒక అవతారమెత్తుతున్నాడని ఇప్పుడు మోడీ రూపంలో ఉన్నారని చెప్పారు. మధుర నియోజకవర్గం నుంచి సి.ఎం యోగి ఆదిత్యనాథ్‌ను పోటీకి నిలపాలని ఎందుకంటే కృష్ణుడు కలలోకి వచ్చి మధుర నుంచి పోటీ చేసే రాష్ట్ర ముఖ్యమంత్రి విజయం సాధిస్తారని చెప్పారంటూ బిజెపి రాజ్యసభ సభ్యుడు హరనాథ్ సింగ్ పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డాకు లేఖ రాశారు. అయితే కృష్ణుడి జన్మస్థలంగా చెప్పుకొనే మధుర, రాముడి జన్మకేంద్రంగా చెప్పే అయోధ్యను కాదని గోరఖ్‌పూర్ నుంచి యోగి పోటీ చేస్తున్నారు. మరి కృష్ణుడు, రాముడికి కోపం వస్తుందా రాదా అన్నది చూడాల్సి ఉంది! హరనాథ్ సింగ్ లేఖ వార్తలను చూసిన తరువాత సమాజవాది నేత అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ కృష్ణుడు తనకు ప్రతి రోజూ కలలోకి వస్తూ సమాజ్‌వాది పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని తనకు చెబుతున్నారని ప్రకటించారు. గతంలో అధికారంలో ఉన్న సమాజవాది నేతలు ములాయం సింగ్ యాదవ్, అఖిలేష్ యాదవ్ కుటుంబ పాలన కేంద్రాలుగా మారినట్లు బిజెపి ధ్వజమెత్తింది. ఇప్పుడు అలాంటి ఆరోపణలు-విమర్శలకు గురైన కుటుంబ సభ్యులను బిజెపి చేరదీసింది. ములాయం సింగ్ కోడలైన అపర్ణా యాదవ్, బావమరిది, మాజీ ఎంఎల్‌ఏ ప్రమోద్ గుప్తాను పార్టీలో చేర్చుకుంది. దీంతో తనకు కుటుంబ భారాన్ని బిజెపి తగ్గించిందని అఖిలేష్ యాదవ్ చమత్కరించారు. అపర్ణా యాదవ్ బిజెపిలో చేరిన కొద్ది రోజుల తరువాత శుక్రవారం నాడు ములాయం సింగ్ యాదవ్‌ను కలసి ఆశీస్సులు అందుకున్నట్లు తెలుపుతూ కలసినప్పటి ఫొటో అంటూ ఒక చిత్రాన్ని ట్విటర్ ద్వారా విడుదల చేశారు. ములాయం సింగ్ కోడళ్లు ఇద్దరూ ఠాకూర్ సామాజిక తరగతికి చెందిన వారు తప్ప యాదవులు కాదు. అందువలన అపర్ణ బిజెపిలో చేరినంత మాత్రాన ఆ పార్టీకి కలిగే లాభమూ సమాజ్‌వాది కి వచ్చే నష్టమూ ఏమీ ఉండదని చెబుతున్నారు. ములాయం రాజకీయ వారసుడిగా తన కుమారుడిని ప్రకటించాలని రెండో భార్య సాధన చేసిన ఒత్తిడి ఫలించలేదు. ములాయం సోదరుడు శివపాల్ తిరుగుబాటు చేసి వేరే పార్టీని పెట్టినా ఫలితం లేకపోవటంతో ఇప్పుడు అఖిలేష్‌తో రాజీకి వచ్చినట్లు వార్తలు. కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరంటూ విలేకర్లు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ పార్టీ నుంచి మీకు మరొకరి ముఖం ఎక్కడైనా కనిపిస్తోందా? ప్రతి చోటా మీకు నా ముఖమే కనిపిస్తోందని ప్రియాంక గాంధీ స్పందించారు. శుక్రవారం నాడు తన సోదరుడు రాహుల్ గాంధీతో కలసి యువజన ప్రణాళికను విడుదల చేసిన సందర్భంగా విలేకర్లతో ఆమె మాట్లాడారు. తాను పోటీ చేసేది లేనిదీ ఇంకా నిర్ణయించలేదన్నారు మరి!

# ‘రైతుల ఆదాయం రెట్టింపు’ ఇలాగేనా?




వ్యవసాయానికి మరింత బాగా బడ్జెట్ పెంచాల్సి ఉందని వ్యవసాయ రంగ నిపుణులు సూచిస్తున్న మాట. వ్యవసాయ సబ్సిడీలను పెద్ద ఎత్తున పెంచాలని చాలా మంది కోరుతున్నారు. ఎరువులపై సబ్సిడీతో పాటు.. రవాణాపై సబ్సిడీని కూడా పెంచాలని కోరుతున్నారు. ఈ బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల విస్తరణ కోసం ఎక్కువ కేటాయింపులు ఉండాలని కూడా కోరుకుంటున్నారు.

‘2022లో స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తాం’. 2016 ఫిబ్రవరిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీ ఇది. 2016 నుంచి 2021 వరకు ప్రభుత్వం ఆరు సార్లు కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టింది. వ్యవసాయ రంగానికి నిధులు కేటాయిస్తూ వచ్చింది. అయితే మరోసారి 2022 ఫిబ్రవరిలో కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయగలిగిందా? అసలు బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తోందా? అన్నదాతల కష్టాలను పరిగణన లోకి తీసుకుంటుందా? చర్చించుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

### 3.3 శాతానికి మించని వృద్ధి

2022 వచ్చేసింది. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఇంకా ఆరు నెలల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ హామీ ఇచ్చినట్లు రైతుల ఆదాయం రెట్టింపైందా...అంటే ఎవరైనా చెప్పేది లేదనే. 2016 నుంచి ఏడాదికి 14 శాతం చొప్పున పెరిగితేనే రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేది. కాని ఇది ఏనాడూ 3.3 శాతానికి మించలేదు. ‘డబులింగ్ ఫార్మర్స్ ఇన్‌కం కమిటీ’ నివేదిక ప్రకారం 2014లో ఏడాదికి రైతుల ఆదాయం రూ. 70 వేలు. 2020 నాటికి అది స్వల్పంగా తగ్గింది. ప్రస్తుతం కూడా కాస్త అటూ ఇటూ ఉంది. ద్రవ్యోల్బణం పెరిగిన మాదిరిగా రైతుల ఆదాయం పెరగలేదని నివేదిక ఇచ్చింది. 2020-21 ఆర్థిక సర్వే ప్రకారం.. దేశ ఆర్థికరంగం మొత్తం జి.వి.ఎ (స్థూల విలువ) 7.2 శాతం తగ్గగా... వ్యవసాయ రంగం జి.వి.ఎ. స్వల్ప పురోగతిని సాధించింది. అయితే ఈ వృద్ధి రైతుల ఆదాయాలు పెంచేందుకు దోహదపడలేదు. పదిహేను సంవత్సరాల్లో జిడిపి లో వ్యవసాయం వాటా 20 శాతం దాటడం ఒకటేసారి జరిగింది. 2020-21 ఆర్థిక సర్వే ప్రకారం ఈ ఏడాది జి.డి.పి. పని తీరులో వ్యవసాయ రంగం ఒక్కటే ఆశావహమైన రంగంగా నిలిచింది. ఇతర అన్ని రంగాలూ దారుణమైన నష్టాలను చవిచూసినప్పటికీ వ్యవసాయ రంగం ఒక్కటే 3.4 శాతం పురోగతి సాధించింది. అయితే కరోనా పరిస్థితుల్లోనూ రైతులు శ్రమించడం ద్వారానే ఇది సాధ్యమైంది తప్పితే కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలేవీ లేవు. వ్యవసాయ అప్పులు కూడా 59 శాతం పెరిగాయి. 2012-13లో వ్యవసాయ కుటుంబాల జాతీయ సగటు అప్పు రూ. 47,000 ఉంటే.. 2018-19లో ఆ అప్పు రూ. 74,121కి పెరిగిపోయింది.

### రాష్ట్రాల వారీ ప్రణాళికలు

దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో వ్యవసాయానిది కీలక పాత్ర. అమెరికా తర్వాత ప్రపంచంలో అత్యధిక సాగు భూమి కలిగి ఉన్నది భారతదేశం. కానీ ఉత్పత్తిలో మాత్రం మూడో స్థానంలో ఉంది. 60 శాతం జనాభా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. బీహార్, జార్ఖండ్, ఒడిశా లాంటి రాష్ట్రాలతో పోల్చుకుంటే కేరళ, పంజాబ్, హర్యానా లాంటి రాష్ట్రాల్లో రైతుల ఆదాయం ఎక్కువగా ఉంది. దేశ వ్యాప్తంగా ఒకేలా ప్రణాళికలు అమలు చేస్తే రైతుల ఆదాయం రెట్టింపయ్యే అవకాశం లేదు. రాష్ట్రాల వారీగా, అంశాల వారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాల్సి ఉండగా, అటు వైపు కేంద్రం ఆలోచించడం లేదు.

### గత బడ్జెట్‌ను చూసుకుంటే...

2020-21 బడ్జెట్‌తో పోల్చుకుంటే 2021-22 బడ్జెట్‌లో కేటాయింపులు 5.63 శాతం మేర పెరిగి, రూ. 1,31,531 కోట్లకు చేరాయి. 2020-21లో రూ. 1,42,762 కోట్ల వ్యయం అవుతుందని మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఇది సవరించిన దశలో 13 శాతం తగ్గి రూ. 1,24,520 కోట్లకు చేరుకుంది. ప్రాథమికంగా అంచనా వేసిన దాని కంటే తక్కువ లబ్ధిదారుల కవరేజీ కారణంగా పి.ఎం కిసాన్ యోజన ప్రతిపాదిత వ్యయంలో రూ. 10,000 కోట్ల కోత పెట్టారు. 2020-21, 2021-22లో పి.ఎం కిసాన్ యోజన పథకానికి రూ. 65,000 కోట్లు కేటాయించారు.

### రైతు వ్యతిరేక విధానాలు

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు సంవత్సరాల కాలంలో పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలను అవలంభించింది. ఇటీవల ఎరువులపై సబ్సిడీ ఎత్తేసి రైతుల నడ్డి విరిచింది. ధరలు విపరీతంగా పెంచింది. ఎఫ్‌సిఐని క్రమంగా నిర్వీర్యం చేస్తోంది. ధాన్యం సేకరణ బాధ్యతలను రాష్ట్రాలకు ఇస్తోంది. దేశంలో 51 రకాల పంటలు పండుతుండగా కేవలం 23 రకాల పంటలకే కేంద్రం మద్దతు ధర ప్రకటిస్తోంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకమైతే ఎవరికీ పనికి రాకుండా ఉంది. కేంద్ర ప్రభుత్వ నూతన ప్రతిపాదిత విద్యుత్ చట్టాలతో వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలని రాష్ట్రాలపై ఒత్తిడి తీసుకు వస్తోంది. మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి రైతులు తీవ్రంగా ఆందోళన చేయడంతో వాటిని విరమించుకుంది.

### ఆదాయం పెరగాలంటే..

రైతుల ఆదాయం పెరగాలంటే ముందుగా ప్రభుత్వం రైతు వ్యవసాయ ఖర్చులను తగ్గించాల్సి ఉంటుంది. ఉత్పాదకతను పెంచి, గిట్టుబాటు ధరలు కల్పించాలి. కనీస మద్దతు ధరను పూర్తి స్థాయిలో అమలు చేయాలి. వ్యవసాయానికి కేటాయించే బడ్జెట్‌లో కనీసం రెండు శాతం పరిశోధనలకు వెచ్చిస్తే భవిష్యత్తులో ఫలితం వుంటుంది. వ్యవసాయంతో పాటు ఇతర రంగాలు కూడా అభివృద్ధి చెందితేనే వ్యవసాయంపై ఆధారపడ్డవారు తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం వుంటుంది. పాడి, పౌల్ట్రీ, హార్టికల్చర్, చేపల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచే అవకాశం వుంటుంది.

### కేటాయింపులు పెరగాలి

గత బడ్జెట్‌తో పోల్చుకుంటే ఈసారి వ్యవసాయానికి మరింత బాగా బడ్జెట్ పెంచాల్సి ఉందని వ్యవసాయ రంగ నిపుణులు సూచిస్తున్న మాట. వ్యవసాయ సబ్సిడీలను కూడా పెద్దఎత్తున పెంచాలని చాలా మంది కోరుతున్నారు. ఎరువులపై సబ్సిడీతో పాటు.. రవాణాపై సబ్సిడీని కూడా పెంచాలని కోరుతున్నారు. ఈ బడ్జెట్‌లో మౌలిక సదుపాయాల విస్తరణ కోసం ఎక్కువ కేటాయింపులు ఉండాలని కోరుకుంటున్నారు. అయితే దేశంలోని వ్యవసాయ రంగాన్ని ఊతమిచ్చేందుకు 2022-23 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కేంద్రం వ్యవసాయ రుణ లక్ష్యాన్ని రూ. 18 లక్షల కోట్లకు పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూ. 16.5 లక్షల రుణ లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. రాష్ట్రాలనూ సమన్వయం చేసుకుంటూ.. స్థానిక పరిస్థితులను బట్టి.. సమగ్రమైన ప్రణాళిక రూపొందిస్తేనే ఐదు నుంచి పది సంవత్సరాల్లోనైనా రైతుల ఆదాయం రెట్టింపయ్యే అవకాశముంది. బడ్జెట్‌లో కూడా అదే స్థాయిలో వ్యవసాయానికి కేటాయింపులు ఉంటేనే అది సాధ్యమవుతుంది.

# టీకాలపై ఏమిటీ నిందలు?




అందుబాటులో ఉన్న సమాచారం, వనరుల ఆధారంగా వాక్సిన్‌ను యుద్ధ ప్రాతిపదికన తయారు చేశారు. రోజుకో కొత్త రూపం ఎత్తుతున్న కరోనాని అరికట్టే వాక్సిన్ అతి తక్కువ సమయంలో తయారు చేయాలంటే వారు అపర బ్రహ్మ అయివుండాలేమో!

పనిచేయని వాక్సిన్‌కు వేలకోట్ల వ్యయమా? శీర్షికన జనవరి 20వ తేదీ సంచికలో అన్నవరపు బ్రహ్మయ్య రాసిన వ్యాసం పలునిందలూ నిరాధార ఆరోపణలతో నిండిపోయింది. కరోనా వాక్సిన్ తీసుకున్నప్పటికీ వ్యాధిని నివారించలేకపోతున్నప్పుడు అది వాక్సిన్ ఎలా అవుతుంది? అని ఆయన ప్రశ్నిస్తున్నారు. వాక్సిన్స్ తీసుకోవడం వల్ల వైరస్ సోకినా చాలావరకు తీవ్ర వ్యాధిగ్రస్తులవకుండా, ప్రాణాలు పోకుండా ఉంటున్నారు. వివిధ వేరియంట్లలో కొన్ని ప్రాణాంతకమయితే మరికొన్ని కావు. కానీ ప్రాణాంతకమైనవి తీవ్ర అనారోగ్య సమస్యలు కలుగ చేయకుండా టీకా కచ్చితంగా కాపాడుతోంది.

ఒక వాక్సిన్ తయారు చేయాలంటే కొన్ని దశాబ్దాలు పడుతుంది. అయినా అన్ని వాక్సిన్లు వందశాతం పనిచేస్తాయని గ్యారంటీ లేదు. కరోనా విపత్కర పరిస్థితులలో విశ్వవ్యాప్తంగా ఎన్నో విశ్వవిద్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వాలు ఆ సమయంలో అందుబాటులో ఉన్న సమాచారం, వనరుల ఆధారంగా యుద్ధ ప్రాతిపదికన కరోనా టీకాలు, ఔషధాలను తయారు చేసాయి. రోజుకో కొత్త రూపం ఎత్తుతున్న కరోనాని అరికట్టే వాక్సిన్ ఇంత తక్కువ సమయంలో తయారుచేయాలంటే వారు అపరబ్రహ్మ అయివుండాలేమో! ఉన్నంతలో వేగంగా తయారైన ప్రస్తుత టీకాలు తీసుకున్న ఎంతోమంది డెల్టా వేవ్‌లో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. వాక్సిన్లు వ్యాధి తీవ్రతను, మరణాలను తగ్గిస్తున్నాయని విశ్వవ్యాప్తంగా అనేక అధ్యయనాలు చెప్తున్నాయి.

అమెరికా, బ్రిటన్ తదితర దేశాలలో ఒమైక్రాన్ సోకిన వారిలో 90 శాతం మంది రెండు డోసులు, ఆ మాటకు వస్తే బూస్టర్ డోస్ కూడా తీసుకున్నవారేనన్న ఆరోపణలోనూ పూర్తి సత్యాలు లేవు. ఈ దేశాల్లో టీకా పూర్తిగా తీసుకున్నవారిలో, లేనివారిలో కేసులూ మరణాలూ ఏ స్థాయిలో ఉన్నాయో రచయిత ఒకసారి అంతర్జాతీయ వెబ్‌సైట్ల నుంచి తెలుసుకుంటే మంచిది. అలాగే, గత రెండేళ్లలో కరోనాతో మరణించినవారి సంఖ్యను రచయిత ప్రపంచ ఆరోగ్యసంస్థ వెబ్‌సైట్‌లో చూడటం మంచిది. సుమారు 55 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని డబ్ల్యుహెచ్‌ఓ చెబుతోంది.

ఆగమేఘాల మీద కరోనా వాక్సిన్ తయారు చేసిన ఫార్మసీ కంపెనీలు సదరు వ్యాధి ఊపిరితిత్తులకు సోకకుండా, సోకినా వైరస్ నాశనమయ్యే విధంగా మందులు కనిపెట్టకపోవడం అనుమానాన్ని కలిగిస్తోందన్నారు రచయిత. అదంత తేలికయిన వ్యవహారమే అయితే ఆ పని ఆయనే చేయవచ్చుకదా? వాక్సిన్ల తయారీలో విశ్వవ్యాప్తంగా ఎన్నో విశ్వవిద్యాలయాల, ప్రభుత్వాల భాగస్వామ్యం ఉంది. వారంతా ప్రజలని మోసం చేస్తున్నారా? ఎందరో శాస్త్రవేత్తలు తమ ప్రాణాలను పణంగా పెట్టి పరిశోధనలు చేస్తున్నారు. వీరంతా తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల మరణాలు కళ్ళారా చూసిన వారే! వారందరి త్యాగాలకు, ప్రాణాలకు విలువ లేకుండా నిరాధారమైన రాతలు రాయడం సీనియర్ జర్నలిస్టుగా చెప్పుకుంటున్నవారు ఎంతమాత్రం చేయకూడని పని.

## మనిషీ - మేఘం

సూర్యోదయమయ్యింది కాని
దినకరుడింకా కానరాలేదు
రోజింకా మొదలు కాలేదేమో
అన్నట్టే ఆకాశం మబ్బుగా ఉంది
కమ్ముకున్న మేఘాలనేకం
వర్షించి కొన్ని వెడితే
బిగుసుకొని కొన్ని వెడితే
దాటేద్దామని ఇంకొన్ని వెడితే
అప్పుడే అనిపించింది నాకు
మా మానవులకున్న కళలు
వీటికీ చాలా ఉన్నాయని
కల మాయమైనంత సులువుగా
ఇవి కరగవనిపించింది మనసులో
హృదయమున్నవాడిలా కనిపించే
మేఘం భూమిని తడిపేస్తుంది
మనసులేని మనిషివలెనే
ఒక్క చుక్కా రాల్చదు ఒక మేఘం
అవకాశవాదిలా దాటేస్తుందొకటి
రూపు మార్చడంలో



కరుణ కురిపించడంలో
మనిషి మేఘంలా
మేఘం మనిషిలా
వేరు వేరుగా కనిపించినా
ప్రవర్తన ఒకటేననిపిస్తుంది!

# పదవులకోసం నియోజకవర్గాన్ని తాకట్టు పెట్టిన ఎమ్మెల్యే

నరసాపురం, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జిల్లాల పునర్విభజనలో నరసాపురం నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందని నియోజకవర్గ తెదేపా యువనేత, ఎన్ఆర్ఐ కొవ్వలి రామ్మోహన్ నాయుడు శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో ఆరోపించారు. చరిత్రాత్మక నేపథ్యం, అభివృద్ధికి అవసరమైన తీరప్రాంతం కలిగి ఉన్న నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించకుండా జిల్లా ఏర్పాటు చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. దశాబ్దాల కాలంగా రెవెన్యూ డివిజనుగా ఉన్న నరసాపురంను కాకుండా మరో పట్టణాన్ని జిల్లాకేంద్రంగా ఎలా ప్రకటిస్తారని రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు తన పదవులకోసం నియోజకవర్గాన్ని తాకట్టు పెట్టారని స్థానికుడు కాకపోవడంవల్లనే ఈప్రాంత ప్రజల మనోభావాలు ఎమ్మెల్యే ముదునూరికి పట్టవని ఆయన విమర్శించారు. జిల్లాల పునర్విభజన జరిగేటప్పుడు ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకుంటుందని ఆ సమయంలో ఎమ్మెల్యే తన వాణిని, నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను వినిపించడంలో విఫలమయ్యారని భీమవరం ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యక్తులకు, కొన్ని శక్తులకు ఎమ్మెల్యే లొంగిపోవడం వలన వంద సంవత్సరాల చరిత్ర కలిగిన నరసాపురం పట్టణాన్ని ఆనాడు బ్రిటిష్ వారు గుర్తించినా నేడు వైసిపి ప్రభుత్వం



గుర్తించకపోవడం చాలా దుర్మార్గమని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. నరసాపురంకు ఇటువంటి పరిస్థితులు కల్పించిన ఎమ్మెల్యే ప్రసాదరాజు తక్షణమే రాజీనామా చేయాలని కొవ్వలి డిమాండ్ చేశారు. నరసాపురంలో జిల్లాకేంద్రం ఏర్పాటు చేస్తే తీరప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఒక పక్క గోదావరి, మరోవైపు సుదీర్ఘ సముద్రతీరం కలిగిన సువిశాలమైన పట్టణం నరసాపురమని లేసు పరిశ్రమ, ఆక్వాకల్చర్ ద్వారా నరసాపురం నియోజకవర్గానికి విదేశాలలో సైతం ప్రత్యేక గుర్తింపు ఉందని పచ్చని పైర్లు, కొబ్బరి తోటలు వంటివి స్థానికంగా ఆదాయ వనరులని ఆయన అన్నారు. వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి, పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని కానీ విద్య, వైద్య రంగాలతోపాటు వివిధ పరిశ్రమలు, వ్యాపార సంస్థలతో ఎంతో అభివృద్ధి చెందిన భీమవరంను జిల్లా కేంద్రంగా ప్రకటించడం పూర్తిగా రాజకీయ పైరవీలే కారణమని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళుతెరిచి పునరాలోచన చేసి నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కొవ్వలి డిమాండ్ చేశారు. నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు నియోజకవర్గ ప్రజలు ఎటువంటి ఉద్యమాలు చేసినా, ఏకార్యక్రమం చేపట్టినా వారికి తనవంతు సహాయ, సహకారాలు పూర్తిగా అందిస్తానని కొన్ని వ్యాపార కార్యక్రమాల కారణంగా విదేశాలలో ఉన్నానని త్వరలోనే నరసాపురం చేరుకొని ప్రజలకు అందుబాటులో ఉంటానని తేదేపా యువనేత కొవ్వలి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## నూతన జిల్లా లను స్వాగతించిన యన్. జి.ఓ.అధ్యక్షులు ఆర్ కె.దుర్గ పద్మజ




నరసరావుపేట. ప్రజాపాలన :రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన జిల్లా ప్రక్రియను వేగవంతం చేయాలని, ముందుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు అని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె. దుర్గ పద్మజ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నూతన రాష్ట్రంలో సుదీర్ఘంగ కాలం నుండి అభివృద్ధి కి నోచుకోని ప్రాంతాలు కూడా త్వరితగతిన అభివృద్ధి చెందే విధంగా పార్లమెంటు కేంద్రాలే నూతన జిల్లా కేంద్రం గా ఏర్పాటు నిర్ణయం చాలా చాలా ఉపయోగకరమైన అంశం అని పేర్కొన్నారు. ముఖ్యంగా యమ్ .యస్ .యమ్ ఈ పరిశ్రమలు స్వయం ఉపాధి, వివిధ ఎడ్యుకేషన్ విభాగాల్లో త్వరితగతిన పురోభివృద్ధి అనేది సాధించుకోవడానికి, ప్రజలకి అన్నికాలుగా ఈ యొక్క జిల్లా ల ప్రక్రియ దోహదపడుతుంది అనుటలో సందేహం లేదు. ఈ సందర్భంగా మన జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రి మేకతోటి సూచరిత గారికి,నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు కి నరసరావుపేట శాసనసభ సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి కి జిల్లాలో ఉన్న శాసనసభ సభ్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సాంబశివరావు వంశీ, మైధిలి, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట, ప్రజపాలన :నరసరావుపేట ను జిల్లా కేంద్రంగా ప్రకటించిన సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ ఆఫీసు వద్ద మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం భారీ ర్యాలీ నిర్వహించాన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఆషాబేగం ఖాజావలి , ఆదిరెడ్డి , గ్రీనరీ%డ%బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చింతా కిరణ్ , మరియు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్దికోసం తలొగ్గిన ఎమ్మెల్యే



నరసాపురం, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : తన మంత్రిపదవి కోసం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు జిల్లా కేంద్రాన్ని తాకట్టు పెట్టి నరసాపురం భవిష్యత్తును కాలరాశారని నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవనాయుడు విమర్శించారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న జిల్లా కేంద్రంగా భీమవరంను ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేసి మూడు రోజులవుతున్నా స్థానిక ఎమ్మెల్యేలో చలనం లేదని అన్నారు. ఆయన తన రాజకీయ మనుగడ కోసమో లేదా మరే ఇతర లబ్ది కోసమో భీమవరం నాయకులకు లొంగిపోయారని ఇప్పటి పరిస్థితి చూస్తే అనిపిస్తుందని ఆయన అన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కొత్త జిల్లాలు ఏర్పాటుచేస్తే సబ్ డివిజన్లోనే వెనుకబడిన నియోజకవర్గం నరసాపురమని కానీ ఎంతో అభివృద్ధి చెంది సామాన్యుడు గజం స్థలం కొనలేని భీమవరంను జిల్లాకేంద్రం చెయ్యటంలో ఆంతర్యం ఏమిటో అటు ముఖ్యమంత్రి, తనను రెండుసార్లు ఎన్నుకున్న నియోజకవర్గం ప్రజలకు ద్రోహం జరుగుతున్నా నోరు మెదపని ఎమ్మెల్యే చెప్పాలని మాధవనాయుడు అన్నారు. నరసాపురం జిల్లాకేంద్రం కాలేదని తెలిసిన మరుక్షణం నుండి నియోజకవర్గ ప్రజలు జిల్లాకేంద్రం కావాలని తపన పడుతుంటే ఎమ్మెల్యే మాత్రం ఎన్నుకున్న ప్రజలను మోసం చేసి మొహం చాటేయటం ఎంతవరకు సమంజసమో ఆయనే ప్రజలకు చెప్పాలని అన్నారు. నరసాపురం నియోజకవర్గ భవిష్యత్తును, ప్రజల ఆశలను నీరుగార్చిన ఎమ్మెల్యే ప్రజలకు జిల్లా కేంద్రంపై సమాధానం చెప్పి తీరాలని లేకపోతే ప్రజలు క్షమించరని ఆయన అన్నారు.

## మాదిగ విద్యార్థులు గర్జన జయప్రదం చేయండి



చందర్లపాడు జనవరి 28 ప్రజా పాలన ప్రతినిధి:మార్చి13న హైదరాబాద్ లో జరుపతలపెట్టిన మాదిగ విద్యార్థులు గర్జన జయప్రదంచేయడం ద్వారా ఎస్సి వర్గీకరణతోపాటు మాదిగల రాజకీయ శక్తిని నిర్ణయించ బోతున్నాంమని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు.చందర్లపాడు గ్రామంలో మాదిగ విద్యార్థుల గ్రామ క మిటీ సమావేశం జరిగినది ఈ సమావేశంలో ఎమ్మార్పీ జాతీయ నాయకులు దొండపాటి సుధాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ 27 యేండ్ల సుదీర్ఘ వర్గీకరణ ఉద్యమంతో దోబూచులాడుతున్న రాజకీయ పార్టీల కు బుద్ధిచెప్పే విదంగాలిమహాజననేత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వములో మార్చి13న హైదరా బాద్ లో జరుపతలపెట్టిన మాదిగ విద్యార్థులు గర్జన జయప్రదంచేయడం ద్వారా వర్గీకరణతోపాటు మాది గల రాజకీయ శక్తిని నిర్ణయించబోతున్నాంకనుక మార్చి13న జరుపతలపెట్టిన మాదిగ విద్యార్థుల గర్జన ను జయప్రదం చేయాలని కోరుతూ అన్నిగ్రామాలలో మాదిగ విద్యార్థుల గ్రామ కమిటీల ఎన్నికలు జరుగు చున్నవి కనుక మంచి కమిటీని అందించాలన్నారు.అ నంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షునిగా కస్తాల రాంబాబు మాదిగ, ఉపాధ్యక్షునిగా కన్నె కంటివెంకటేష్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా వేమవర పు అశోక్ మాదిగ,కార్యదర్శిగా కస్తాల శ్రీకాంత్ మాది గ, కోశాధికారిగా కస్తాల అహరోను మాదిగ,కార్యవర్గ సభ్యులుగా కస్తాల పినిహాస్ మాదిగ,కస్తాల నరేంద్ర మాదిగ,కస్తాల వినయ్ మాదిగ,తుడుం దేవదాస్ మాదిగ,కాస్తాల ప్రవీణ్ మాదిగ,దున్న వంశీమాదిగ ,వేల్పు ల రాంబాబు మాదిగ,మారేపల్లి సునీల్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,ఈకార్యక్రమంలో కొమ్ము కూరి ప్రసాద్ మాదిగ,నాగెల్లి మణిక్యరావు మాదిగ, నంద్రు రవిబాబు మాదిగ, నంద్రు సీతారాములు మా దిగ, రాయపాటి వరదరాజుమాదిగ,సంగం రవి మాదిగ,చావల శ్రీనివాసరావుమాదిగ,కోట పద్మారావు మా దిగ,తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 20న ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల నాయకులకు అభినందన సన్మాన సభ



నరసరావుపేట. ప్రజాపాలన :ఫిబ్రవరి 20 వతారికున బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక ఆ ధ్వర్యం లో నరసారావుపేట డివిజన్ లో 7నియోజక వర్గాలలో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ లో వున్న ఎంపీపీ, జడ్పీటీసీ ,ఛైర్మన్స్ ,వైస్ ఎంపీపీ ,లందరికి అభినందన సన్మాన సభ నిర్విస్తున్నట్లు డాక్టర్ పొనుగుపాటి పూర్ణచంద్రరావు ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు తెలిపారు.ఈ సమావేశంలో ,బోయన సుబ్బారావు ,గాడిల్లి సాంబశివరావు ,%ం౧% మస్తాన్ఎంఐఎం నాయకులు ,%ం౧% షరీఫ్ ఎంపీటీసీ ,వేముల శివ వైసీపీ ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ ,గోదా జాన్ పాల్ మాల మహానాడు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,కొండలు ఐక్యవేదిక నాయకులు ,రామాంజయులు బీసీ నాయకులు ,మల్లెల %ఎ% అనిలా ,%ఎష్ట్ర% అనురాధ ,పి రమాదేవి ,%ఎ% మోహన్ %ఏశీశఅఎఆశ్రీఖతీ% , బోరుగడ్డ అంబెద్కర్ మాలమహానాడు ప్రెసిడెంట్ గుంటూరు జిల్లా ,మందగాని బాబు %ఎతీజూం% నాయకులు ,ఈ కార్యక్రమము లో పాల్గున్నారు.

## సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ అంశం: ఎమ్మెల్యే గోపి రెడ్డి



నరసరావుపేట. ప్రజాపాలన :సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ఆంశం అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . శుక్రవారం వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నరసరావుపేట ప్రాంతాన్ని జిల్లా గా ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి నా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతం నుండి ఎంతో మంది మహానుభావులందరికి స్థానం కల్పించింద ని,నరసరావుపేట ప్రాంతం ప్రజలు ఎంతో సంతోషంగా వ్యక్తం చేస్తున్నార ని అన్నారు. ఈ ప్రాంతం లో జిల్లా స్థాయి సంస్థల,ప్రభుత్వ స్థలాలు,అధికారిక నివాసాలకు అవసరం అయిన స్థలాలు ఇక్కడ ఉన్నాయి,ముఖ్యమంత్రి కి నాతో ఉన్న సన్నిహిత బంధం వల్ల అనేక సార్లు నరసరావుపేట ను జిల్లా గా ప్రకటించాలి అని కొరాను. అన్ని పార్టీల మధ్య సమన్వయంతో నరసరావుపేట జిల్లా గా సాధించుకున్నము.ఏ అంశం మాత్రం చరిత్రలో నిలిచి పోయే అంశం.జిల్లా ప్రకటించిన సందర్భంగా రేపు నరసరావుపేట నుండి కోటప్పకొండ కు ముఖ్యమంత్రి సంగిభావ పాదయాత్ర చేస్తున్నాము. ఈ యాత్రలో అందరూ పాల్గొని జయప్రదం చెయ్యాలి అని కోరుతున్నాము అని అన్నారు.రేపు 9 గంటలకు ఈ పాదయాత్ర ప్రారంభం అవుతుంద నీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## రాబోవు ఎన్నికలలో టిడిపి విజయం ఖాయం : తెదేపా



కావలి జనవరి 28ప్రజాపాలన ప్రతినిధి: రాబోయే ఎన్నికలలో టీడీపీ విజయం ఖాయమని తేదేపా నాయకులు తెలిపారు.. శుక్రవారం మన్నెంగోపాల కృష్ణ కళ్యాణ మండపంలో సంస్థాగత ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంను త్రిసభ్య కమీటీ సభ్యులు మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో చేజర్ల వేంకటేశ్వర్ రెడ్డి ,గ్రంధి యానాది శెట్టి సహకారంతో నూతంగా రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ ,ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావ్ గౌడ్ లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఇప్పటి నుంచే కార్యకర్తలు విజయం దిశగా పని చేయాలని వారికి పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. నాయకులు కార్యకర్తలు అందరూ కష్టపడి, ఛాలెంజ్ గా తీసుకొని ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. అందరూ కష్టపడితే విజయం సాధిస్తాం అని చెప్పారు. నాయకులంతా విభేదాలు ఉంటే పక్కనపెట్టి కలిసికట్టుగా పని చేస్తే తిరుగులేని చరిత్ర సృష్టిస్తామని పేర్కొన్నారు. ప్రతినెల సమావేశాలు నిర్వహించాలని అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనాలని, మండలంలో పార్టీ బలంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ హడక్ కమీటీ కన్వీనర్ గుత్తికొండ కిషోర్ బాబు, , బీద గిరిధర్,మలిశెట్టి వెంకటేశ్వర్లు , కోసూరి వెంకటేశ్వర్లు ,రూరల్ మండలం నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమరీ పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తా :ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు



చందర్లపాడు జనవరి 28 ప్రజా పాలన ప్రతినిధి:మం డలంపరిధిలో పాతబెల్లంకొండవారిపాలెం గ్రామ మం డల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి తా ను ముందుటనాని పాఠశాలకు కావాల్సిన మౌలిక స దుపాయాలు కల్పిస్తానని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు.ఆర్సియం సూల్ ను ప్రభుత్వం గవర్నమెంట్ లో విలీనం చేయ దంతో ఆ స్కూల్ ను తాత్కాలికంగా మహిళా మండ ల కమిటీ హల్ కు మార్చారు.మండలంలోని కోనా యపాలెం పరిధిలో ఉన్న పాతబెల్లకొండవారిపాలెం లో మహిళా మండల తాత్కాలిక ప్రైమరీ స్కూల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.మూడు నెలల్లో కొత్త పాఠ శాలను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.వి ద్యా ర్థులకు ఎటువంటి ఇబ్బందికలగకుండా చూస్తామ న్నారు.ఈ కార్యక్రమం మేకల శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో జరిగింది.గ్రామ సర్పంచ్ మార్కపూడి వెంక ట్రావమ్మ,ఎంఈవో బాలాజీ నాయక్,కమతం వెంకట నర్సిరెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ దాసరి రవీంద్ర,వడ్ల మూడి లక్ష్మీ నారాయణ,బుగ్గినేని సురేష్,కోక వెంక టేశ్వరావు,మార్కపూడి బ్యాంక్ ప్రసాద్,మార్కపూడి జాన్ కోటయ్య,మార్కపూడి రవి,బాలకృ ష్ణ,ఉపాధ్యా యులు,వలంటీర్స్,గ్రామస్తులు మొదలగు వారు హాజ రయ్యారు

## కారంపూడి అంకళమ్మ తల్లిని దర్శించుకున్న మాచర్ల మున్సిపల్ చైర్మన్ తురక. కిషోర్ దంపతులు



కారంపూడి.. జనవరి28...ప్రజాపాలన...ప్రతినిధి..: పల్నాటి ఆరాధ్యదైవమైన కారంపూడి అంకళమ్మ తల్లిని మాచర్ల మున్సిపల్ చైర్మన్ తురక. కిషోర్ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా కారంపూడి చేరుకున్న చైర్మన్ దంపతులను ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్నాడు ప్రజల ఆరాధ్యదైవమైన అంకళమ్మను కుటుంబసమేతంగా దర్శించుకోవటం చాలా ఆనందంగా ఉందని కోరిన కోరికలు తీర్చే మహాగొప్ప తల్లి అని మున్సిపల్ చైర్మన్ తురక. కిషోర్ అన్నారు అనంతరం సాయిబాబా దేవాలయానికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కారంపూడి చేరుకున్న మాచర్ల మున్సిపల్ చైర్మన్ దంపతులను కారంపూడి సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్ మర్యాదపూర్వకంగా కలుసుకొని దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, ఎంపిటీసీ సభ్యులు వేముల. లింగయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేట మండల ఐ.టి.డి.పి సోషల్ మీడియా ప్రెసిడెంట్ గా మంతెన సాయి



కొత్తపేట(ప్రజాపాలన ప్రతినిధి) :కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన మంతెన సాయి ని కొత్తపేట మండల తెలుగుదేశం పార్టీ ఐటీడీపీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ సందర్భంగా మంతెన సాయి రాష్ట్ర టీడీపీ పార్టీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ను కలిసి కృతజ్ఞత తెలియజేసారు.

## కొత్త పి.ఆర్. సి జి.ఓ.లను వెంటనే రద్దుచేయాలి




నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేట కోర్ట్ కాంపౌండ్ లో పి.ఆర్. సి సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పి.ఆర్. సి జి.ఓ.లను వెంటనే రద్దుచేయాలని,పాత హెచ్.ఆర్. ఏ స్లాబ్ లను కొనసాగించాలని,సి.పి.యస్ వెంటనే రద్దు చేయాలని,అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పాత పద్ధతి లోనే కొనసాగించాలని నల్ల బ్యాడ్జీ లతో మూడోవ రోజు ఆందోళన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పి.ఆర్. సి సాధన సమితి సభ్యులు తుబాటి శ్రీనివాసరావు, షేక్ కరీం బాబా,పి.రామ్ గోపాల్, పి.కిషోర్,సి హెచ్ శ్రీనివాస్, పి.హనుమంతరావు, జి.సాయి మహేష్, షేక్ బాజిబాబా, యస్ ఈశ్వర్ రావు,ఏ ఓ.పద్మశ్రీ ఇంకా న్యాయ శాఖ ఉద్యోగులు పాల్గొనినారు.

# ఫిబ్రవరి 6న బత్తిన సుబ్బారావు జయంతి వేడుకలు

## - మండలి చైర్మన్ మోషేన్ రాజుకి ఘన సత్కారం
## - హెూమ్ శాఖా మంత్రి సుచరిత రాక
## - వెల్లడించిన బత్తిన సేవా సమితి అధ్యక్షుడు బర్రే కొండబాబు



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి, రాజకీయాల్లో నీతి, నిజాయితీలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మాజీ మంత్రి బత్తిన సుబ్బారావు జయంతి వేడుకలను ఫిబ్రవరి 6వ తేదీన రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్నారు.దీనికి సంబంధించిన వివరాలను స్థానిక క్వారీ మార్కెట్ సెంటర్లో జరిగిన విలేకరుల సమావేశంలో కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, వైఎస్ఆర్సిపి నాయకుడు, బత్తిన సుబ్బారావు సేవా సమితి అధ్యక్షుడు బర్రే కొండబాబు వెల్లడించారు. బత్తిన సుబ్బారావు పేదలకు ఐదు సెంట్ల చొప్పున ఇళు నిర్మాణానికి స్థలం ఇచ్చిన మహా మనిషని, రాజకీయాలకే విలువ తెచ్చారని, నగరంలో ఏ మూలకు వెళ్ళినా ఆయన పంపిణీ చేసిన స్థలాలు కనబడతాయని కొనియాడారు. 1970లో సుబ్బారావు నగర్లో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసారని, అందుకే ఆయన పేరును ఆ ప్రాంతాలకు పెట్టారన్నారు. నిస్వార్థ రాజకీయ నాయకుడైన ఆయన కాంస్య విగ్రహాన్ని క్వారీ సెంటర్లో నెలకొల్పామన్నారు. ఆయన కుమార్తె మాటూరి లక్ష్మీ ఇటీవలే తనను కలిసి బత్తిన సుబ్బారావు విగ్రహాలకు కనీస రక్షణ లేకుండా పోయిందని, నగర ప్రధమ మేయర్గా పనిచేసిన మాటూరి శ్రీనివాస చక్రవర్తిని కూడా సరైన రీతిలో గౌరవించలేదని ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిపారు. ఆయన అల్లుడు, రాజమహేంద్రవరం ప్రధమ నేయర్ ఎంఎస్ చక్రవర్తి విగ్రహాన్ని కార్పొరేషన్ లో ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని, ఆయనను మేయర్ చేసిన తెలుగుదేశం పార్టీ ఆ దిశగా ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్షునిగా పనిచేసిన కొయ్యే మోషెన్ రాజు ఎమ్మెల్సీగా ఎంపిక చేయడంతో పాటు శాసనమండలి చైర్మన్ గా నియమితులయ్యారని ఈ సందర్భంగా ఆయనకు ఘన సన్మానం చేయడానికి నిర్ణయించామని తెలిపారు. బత్తిన సుబ్బారావు సేవా సమితిగా గతం నుండి చాలా కార్యక్రమాలు చేసి ఆయన పేరిట కమ్యూనిటీ హాల్ నిర్మించామని వచ్చే నెల 6న సాయంత్రం క్వారీ సెంటర్లో బత్తిన సుబ్బారావు జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా హాజరు కావాలని కోరారు. దీనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర హెూమ్ శాఖా మంత్రి మేకతోటి సుచరితను ఆహ్వానించామని, ఆమెతో పాటు జిల్లాకు చెందిన మంత్రులు, ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. దళిత సంఘాల, పెద్దలు, నాయకులతో పాటు ఎంపి నందిగామ సురేష్, అమలాపురం ఎంపి చింతా అనురాధలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ అధ్యక్షత వహిస్తారన్నారు. తాళ్ళూరి విజయకుమార్ మాట్లాడుతూ బత్తిన సుబ్బారావు బాటలోనే మోషేన్ రాజు కూడా నిస్వార్థమైన రాజకీయాలు చేసారని, అందుకే జగన్ ఉన్నతమైన స్థానం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. మజ్జి అప్పారావు మాట్లాడుతూ నేటితరం నాయకులకు ఆదర్శనీయుడు బత్తిన సుబ్బారావు అని, ఆయన జయంతి నాడు కొయ్యే మోషేన్ రాజును సత్కరించడం మంచి ఆలోచన అన్నారు. కానుబోయిన సాగర్ మాట్లాడుతూ. ఊరికి, జిల్లాకు మంచి చేసిన వ్యక్తి బత్తిన సుబ్బారావు అని, మరణించినా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాందించుకున్నారని కొనియాడారు. బలహీన వర్గాలను చైతన్యం పరిచే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కొయ్యే మోషేన్ రాజు చైర్మన్ గా నియామకం కావడం దళితజాతికే గౌరవమని, ఆయనకు సత్కారం అంటే జిల్లా నలుమూలల ఉన్న అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. కోరుకొండ చిరంజీవి మాట్లాడుతూ నిజమైన ప్రజా సేవకుడు బత్తిన సుబ్బారావు అని కొనియాడారు. ఈ సమావేశంలో కొమ్ము జిగ్లేర్, రేగుళ్ళ బాలశ్రీధర్, సోడదాసి సుందర్ సింగ్,విప్పర్తి ఫణికుమార్, చీర రాజు, గారా చంటిబాబు, బర్రే సుబ్రహ్మణ్యం, తాడేపల్లి విజయకుమార్, పల్లి చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

## చీకటి పిఆర్సి జీవోలను రద్దు చేయాలి: ఉపాధ్యాయులు డిమాండ్



కంచికచర్ల జనవరి 28(ప్రజాపాలనప్రతినిధి) అసంబద్ధమైన అశాస్త్రీయమైన చీకటి పిఆర్సి జీవోలను రద్దు చేయాలని సి .టి.యు జిల్లా కార్యదర్శి వేముల బిక్ష మయ్య వినతి రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి పై ఇచ్చిన జీవోను రద్దు చేయాలని స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎల్. చిట్టిబాబుకు శుక్రవారం ఎస్ టి యు నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భం గా బిక్షమయ్య మాట్లాడుతూ అసంబద్ధమైన అశా స్త్రీయమైన చీకటి పిఆర్సి జీవోలను రద్దు చేసి శాస్త్రీయ మైన అశు తోష్ మిశ్రా కమిటీ సిఫార్సుల ప్రకారం కొత్త పిఆర్సి జీవోలను ఇవ్వాలన్నారు అలాగే జనవరి నెల జీతాలను పాత జీతంతో పాటుగా పెండింగ్ లో ఉన్న డి ఏ లను కలిపి చెల్లించాలన్నారు అంతేకాకుండా కొ త్త పిఆర్సి ప్రకారం మా జీతాలు బిల్లులు చేయవ ద్ద ని మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల లో పని చేస్తున్న 120 మంది ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి కి సూచించారు ఈ కార్యక్రమంలో విక్టర్ నాగేష్, బి. రవి కుమా ర్, బి. శ్రీనివాసరావు, మేకల. సుధాకర్, అంజి రెడ్డి. సురేష్, రవీంద్ర , మురళీధరరావు, శ్రీనివాసరావు, ప్రభు కిషోర్, నాగేశ్వరరావు, రామారావు, వెంకట్, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ స్పీకర్ ను కలిసిన పొన్నూరు ముస్లిం నాయకులు



ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు, రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతిని గురువారం బాపట్ల లోని ఆయన స్వగృహంలో పొన్నూరు ముస్లిం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పరిపాలన సౌలభ్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లా లు ఏర్పాటు చేయటం హర్షనీయమని పేర్కొన్నారు. అలానే బాపట్లను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయటం హర్షణీయమని డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బ్రహ్మయ్య, మైనార్టీ సీనియర్ నాయకుడు షేక్ సుల్తాన్, సయ్యద్ జాఫర్, సీనియర్ నాయకుడు సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి దేవస్థానమునకు అన్నదానానికి విరాళం అందించిన భక్తులు



ఆత్రేయపురం (ప్రజాపాలన ప్రతినిధి) :పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాపురం వాస్తవ్యులు ఎన్. మల్లేశ్వర రావు , ఉమా మల్లేశ్వరి దంపతులు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ %ఒ% గోపాల స్వామి వారిని దర్శించుకుని శ్రీ స్వామి వారి అన్నదాన పథకమునకు రూ.10,116/- లు విరాళం సమర్పించారు... దాతలకు శ్రీ స్వామి వారి ఫొటో, చరిత్ర పుస్తకం, అన్నదానం బాండ్, శేష వస్త్రంతో ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణ చైతన్య సత్కరించారు

## ఘనంగా ముగిసిన మర్రిచెట్టుపాలెం యూత్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



నరసరావుపేట. ప్రజాపాలన : రొంపిచర్ల మండలం మర్రిచెట్టుపాలెం గ్రామంలో మర్రిచెట్టుపాలెం యూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం పండుగ పురస్కరించుకుని మంగళవారం నుంచి గురువారం వరకు నిర్వహించరు ఈ యొక్క జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా రొంపిచర్ల మండలం ఎస్సై హాజరతయ్య విచ్చేసారు అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ యొక్క పోటీలు ఏర్పడడం వల్ల క్రీడాకారుల ప్రతిభను కనబరిచి వారి యొక్క శక్తి సామర్థ్యాన్ని తెలియజేస్తుందని ఈ యొక్క పోటీలను ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు మరియు గ్రామస్థులకు నా యొక్క అభినందనలు అని అన్నారు అదేవిధంగా ఈ ఈ యొక్క పోటీలలో ఇరు ప్రాంతాల నుంచి మొత్తం 30 జట్లు పాల్గొనగా ఫైనల్స్ కి మూడు జట్లు ఎంపికయ్యాయి ఫైనల్స్లో మొదటి జట్టు ఆర్క్ ఫ్రెండ్స్ రెండవ యంసిపి కింగ్స్ మూడవ జట్టు మాచవరం గ్రామం యూత్ ఎంపిక ఖాబడ్డాయి ఈ ఎంపికైన మొదటి జట్టుకు మొదటి విజేతలకు మొదటి బహుమతి 10116 బత్తుల చిన్నయ్య జ్ఞాపకార్థం వారి తమ్ముడు అంజయ్య బహుకరణ చేయగా రెండో విజేతలకు రెండవ బహుమతి 7116 గంట చిన్న రాములు జ్ఞాపకార్థంగా వారి కుమారులు బహూకరణ చేయగ మూడవ విజేతలకు మూడోవ బహుమతి 5116 స్వర్ణ సాగర్ బాబు జ్ఞాపకార్థం వారి తమ్ముడు స్వర్ణ నాగరాజు బహుకరణ చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ యొక్క జిల్లా స్థాయి కబడ్డీ పోటీలుకు సహకరించిన వారందరికీ కూడా మా యొక్క కమిటీ సబ్యుల నుంచి మరియు మర్రిచెట్టుపాలెం గ్రామం నుంచి ధన్యవాదాలు అని అన్నారు

# టిడిపి జనసేన ఇన్చార్జి లకు కృతజ్ఞతలు



నరసరావుపేట. ప్రజాపాలన :నరసరావుపేట టీడీపీ,జనసేన ఇన్ ఛార్జ్ లను మర్యాదపూర్వకంగా కలసి ధన్యవాదములు తెలిపిన నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి నాయకులు. ప్రభుత్వం నరసరావుపేట పట్టణాన్నే జిల్లా కేంద్రంగా ప్రకటించేందుకు నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి కి సంపూర్ణ మద్దతు తెలిపిన నరసరావుపేట టీడీపీ ఇన్ ఛార్జ్ డా.చదలవాడ అరవిందబాబును,జనసేన నరసరావుపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ సయ్యద్ జిలాని నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి కన్వీనర్ గర్నెపూడి అలెగ్జాండర్,కోకన్వీనర్ డా.గోదా రమేష్ కుమార్ మరియు సభ్యులు షేక్ బాబావలి,పిడతల రమాదేవి,రేపూడి కుమారి,రమేష్,ఇమ్మానుయేలు,ఖాజావలి తదితరులు కలసి దుశ్శాలువాలు,పూల మాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా నిర్వహించిన సమావేశంలో నరసరావుపేట టీడీపీ ఇన్ ఛార్జ్ డా.చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ అన్నిరాజకీయ పార్టీలు,దళిత,మహిళ,కుల,ప్రజా సంఘాలు కలసి చేసిన పోరాట ఫలితమే నరసరావుపేట పట్టణం జిల్లా కేంద్రం సాధ్యమైందని తెలిపి తమను మర్యాద పూర్వకంగా కలసిన నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి కన్వీనర్ గర్నెపూడి అలెగ్జాండర్ ను కోకన్వీనర్ డా.గోదా రమేష్ కుమార్ ను శాలువాలతో సన్మానించి మిగతా సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నరసరావుపేట జనసేన ఇన్ ఛార్జ్ సయ్యద్ జిలానిని కలసిన నరసరావుపేట పట్టణ జిల్లా సాధన సమితి కన్వీనర్ గర్నెపూడి అలెగ్జాండర్ తమకు పార్టీ తరఫున మద్దతు తెలిపినందుకు శాలువాతో సన్మానించి ధన్యవాదములు తెలిపారు.

## నాంచారంపల్లి కేసులో న్యాయం చేయండి..రాష్ట్ర యాదవ నేత కోన గురువయ్య: పలుమార్లు అగ్రవర్ణాలు బెదిరించారు



కావలి జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి : సీతారామపురం మండలం నాంచారం గ్రామంలో ఈనెల ఒకటో తేదిన మారుబోయిన తిరపతయ్య మృతి పలు అనుమానాలకు తావిస్తోంది అని తెలుగు యాదవ మహాసభ రాష్ట్ర అద్యక్షుడు కోనా గురవయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కావలి డియస్పీ దేవరకొండ ప్రసాద్ ను కలసి తెలుగు యాదవ మహాసభ తరుపున వినతిపత్రం అందజేశారు. అలానే మారుబోయిన తిరపతయ్య యాదవ్ ను ఆ గ్రామంలో పొలంలోని దారుల విషయంలో అనేకసార్లు అగ్రవర్ణాలు బెదిరించారని అనంతరం ఆయన అటవీ ప్రాంతంలో మృతి చెందటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. అయితే కుటుంబ సభ్యులు తెలపటం ఇది ముమ్మాటికీ హత్య అని చెప్తున్నారని దీనిపై పోలీసులు విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అయితే డియస్పీ ప్రసాద్ కూడా పోస్టుమార్టం రిపోర్ట్ రావల్సి ఉందని విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే క్రింద స్థాయి పోలీస్ అధికారులు కేసును పూర్తి విచారణ చేపట్టాలన్నారు. పోలీసులు కూడా ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారని ఇది ఇందులో వాస్తవం లేదన్నారు. వారి కుటుంబంలో ఆర్థిక సమస్యలు కాని మరొకటి ఏది లేదని ఆత్మహత్య చేసుకొనే పిరికివాడు కాదని కుటుంబ సభ్యులు తెలుపుతున్నారని అన్నారు. పోస్ట్ మార్టం రిపోర్ట్ రావల్సి ఉందని అయితే ఈ కేసును తప్పుదోవ పట్టిస్తే ఉపేక్షించేది లేదని అవసరమైతే తెలుగు యాదవ మహాసభ తరుపున 10 వేల మందితో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మృతుడి కొడుకు శ్రీనివాసులు ,కుటుంబ సభ్యులు, తెలుగు యాదవ మహాసభ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సోడియం హైపోక్లోరైట్ ద్రావణం పిచికారీ

### చందోలు సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి-మునీర్

చందోలు (పిట్టలవానిపాలెం - ప్రజాపాలన) : కరోనా వైరస్ వ్యాప్తిని కట్టడి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని చందోలు సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి-మునీర్ అన్నారు.మండలంలోని చందోలు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చందోలు సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి-మునీర్ ఆధ్వర్యంలో సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పిచికారి చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కరోనా థర్డ్ వేవ్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. ముఖానికి తప్పనిసరిగా మాస్కును ధరిస్తూ చేతులను సబ్బు-శానిటైజర్లతో ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకుంటూ ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కరోనా నిబంధనలను తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు మురళీధర్ రావు, షమీం సుల్తానా, సచివాలయం సిబ్బంది, పాల్గున్నారు.

## హ్యూమన్ రైట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, ఉచితంగా కరోనా కిట్ల పంపిణీ



ఒంగోలు : హ్యూమన్ రైట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, సౌత్ ఇండియా రీజియన్ ఛైర్మన్ షేక్.ఖలీఫాతుల్లాబాషా ఆధ్వర్యంలో, ఒంగోలు లోని బొమ్మరిల్లు అనాధబాలబాలికల ఆశ్రమంలో పిల్లలకు, 73వ రిపబ్లిక్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కరోనబారిన పడకుండా ఉండేందుకు వీలుగా, తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలకు చెప్తూ, కరోనా మెడికల్ కిట్స్ను బొమ్మరిల్లుఆశ్రమం పిల్లలకు ఉచితంగా అంద జేశారు.ఈ సందర్భంగా షేక్. ఖలీఫాతుల్లాబాషా మాట్లాడుతూ, ప్రపంచం మొత్తం గత మూడు సంవత్సరాలుగా కరోనాతో ప్రజలు అతలాకు తలం అవుతున్నారన్నారని,ఆవేదన వ్యక్తం చేశారు. తమ జీవన శైలి కష్టమైన ఈ పరిస్థితుల్లో అనాధలైన పిల్లలు, కరోనా బారినపడకుండా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, కోవిద సహృదయ ఫౌండేషన్ చైర్మన్, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, సౌత్ ఇండియా రీజియన్ వర్కింగ్ ఛైర్మన్ డాక్టర్.జి.అనూహ్యారెడ్డి, ఆదిల్ ఇన్నోవేషన్ క్లబ్ ఛైర్మన్ షేక్. ఆదిల్,ఆదిల్ ఇన్నోవేషన్ క్లబ్ డైరెక్టర్ షేక్. అహీత్లు అందించిన ఆర్థిక సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోఉన్న కమిటీ సభ్యులతో,రాష్ట్రవ్యాప్తంగాఅనాధఆశ్రమాలలో,కరోనా మెడికల్ కిట్స్ అందజేశామని తెలిపారు.కరోన బారినపడిన పేదవారికి ఉచితంగా,మందుల తో పాటు, ఆహారసౌకర్యం కోసం, ఆదిల్ ఇన్నోవేషన్ క్లబ్ డైరెక్టర్ షేక్.అహీత్ (సెల్ నెంబర్ 9848225407)కు కాల్ చేస్తే, వారు హ్యూమ న్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో, ఆదుకొనివారికి అండగానిలుస్తూ, యో డైలీ ద్వారా, ఉచితముగా డోర్‌డెలివరితో మందులు, భోజనవసతి అందించడం జరుగుతోందన్నారు.ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కరోనావ్యాధిని తట్టుకొని,సంపూర? ఆరోగ్యంతోఉండాలని, పిల్లలతో కలసి దేవుడినిప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బొమ్మరిల్లుఆశ్రమం నిర్వాహకులు షేక్.ఖాసీం, రాజ్యలక్ష్మి, యో డైలీ మేనేజింగ్ డైరెక్టర్ కొణి జేటి శ్రవణ్‌కుమార్,హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్రరాష్ట్ర లీగల్‌కార్యదర్శి జాజులశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ డివిజన్ కన్నా జిల్లా కేంద్రం చేస్తే, చీరాల మెరుగైనఅభివృద్ధి సాధించే అవకాశం ఉంది



చీరాల(ఒంగోలు) : చీరాలను రెవిన్యూ డివిజన్ కన్నా, జిల్లా కేంద్రంగా చేయడం వలన, మరింత మెరుగైన అభివృద్ధి సాధించే అవకాశం ఉందని, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వరికూటి అమృత పాణి, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర,చీరాల మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,లు అన్నారు. జిల్లాల పునర్విభజన చేపడుతున్నామని,ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించడాన్ని హర్షిస్తూ, పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా, 26 జిల్లాలను ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.తొలుత చీరాల గడియారస్థంభంసెంటర్లో ఉన్న దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్యవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ, బాపట్లనుజిల్లాగా ప్రకటిస్తూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీసుకున్న నిర?యాన్ని స్వాగతిస్తున్నామన్నారు.జిల్లాలపునర్విభజన ద్వారా అన్నిప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.అదేవిధంగా చీరాలను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే, బాగుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.చీరాలను రెవిన్యూడివిజన్‌గా మార్చడంవల్ల ఉపయోగంఉన్నా, జిల్లా కేంద్రంగా మారిస్తే బాగుంటుంది.ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తారన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. మునిసిపల్ వైస్ చైర్మన్ బోనిగల జైసన్‌బాబు, కౌన్సిలర్లు, వైసీపీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఎమ్మెల్యే రజని ముస్లిం, మైనార్టీలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి: టిడిపి కౌన్సిలర్లు





చిలకలూరిపేట: (ప్రజా పాలన)పట్టణంలోని మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్ లో మున్సిపల్ అధికారులు కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం నిర్వహించారు. కౌన్సిల్ అజెండాలోని 48 అంశాలపై చర్చ జరిగింది. కౌన్సిల్లో ఒక అంశాన్ని రద్దు చేస్తూ ...నాలుగు అంశాలను వాయిదా వేశారు. అనంతరం అత్యవసర అజెండా లోని నాలుగు అంశాలు చర్చకు వచ్చాయి. టిడిపి వైసిపి కౌన్సిల్ సభ్యుల మధ్య వాదోపవాదాలు తో పాటు వాడివేడిగా చర్చ కొనసాగింది.

టిడిపి కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మైనార్టీల స్మశాన వాటిక కు,ఈద్గా కోసం శాసనసభ్యురాలు విడదల రజిని తన స్వంత నిధులతో 2 ఎకరాలు కొనుగోలు చేసి ఇస్తానని ఎన్నికలకు ముందు వాగ్దానం చేయడం జరిగిందని, అయితే ఎన్నికలలో గెలిచి రెండున్నర సంవత్సరాలు దాటినా ఇప్పటికీ తాను కొనుగోలు చేసిన 2 ఎకరాలు ఎక్కడ ఉందో మైనారిటీ వర్గాల వారికి తెలియజేయకపోవడం దారుణమని టిడిపి కౌన్సిలర్లు గంగా శ్రీనివాస్ రావు తో పాటు, టిడిపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆదే విధంగా ఎజెండాలో 4వ అంశంగా మున్సిపల్ నిధుల నుండి 2 ఎకరాలు, ఎకరా 80 లక్షల వంతున కొనుగోలు చేసి సమీకరించడానికి తీర్మానని వ్యతిరేకించారు. ఆనాడు ఎమ్మెల్యే పెరిగిపోతున్న ముస్లిం జనాభాకు ఖబర్ స్తాన్, ఈద్గా కోసం కనీసం 5 ఎకరాలు అవసరమని తెలియజేసి, అందులో 2 ఎకరాలు తాను స్వంత నిధులతో కొని ముస్లింలకు అందజేస్తానని చెప్పారని. కౌన్సిల్ లో టిడిపి కౌన్సిలర్ లో గుర్తు చేశారు.దింతో వల్లేటి వెంకటేశ్వరరావు, గంగా శ్రీనివాసరావుకు మధ్య పరస్పర విమర్శలు జరగడం తో సభలో కొంత గందరగోళ వాతావరణం నెలకొంది.ఆ తదుపరి ఈ విషయమై చైర్మన్ రఫాని, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి , ఎమ్మెల్యే ఇప్పటికే 2 ఎకరాలు కొన్నారని తెలిపారు. అయితే ఆ కొనుగోలు చేసిన 2 ఎకరాలు ఎక్కడో చూపించాలని టిడిపి కౌన్సిలర్లు మళ్ళీ వాగ్వాదానికి దిగారు. 2 ఎకరాలు కొనుగోలు చేస్తే, అదే ప్రాంతంలో మరో 3 ఎకరాలు సమీకరణ చేయాల్సి ఉండగా, 2 ఎకరాలే అని తీర్మానంలో ఎందుకు పెట్టారని పలు ప్రశ్నలు సంధించారు. ఎమ్మెల్యే కొనుగోలు చేసిన 2 ఎకరాలుతో పాటు మరో 3 ఎకరాలు సమీకరించాల్సిందేనీ పేర్కొన్నారు. చేయకపోతే మైనారిటీ వర్గాలను ఎమ్మెల్యే మోసగించినట్లనని వారు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే కొనుగోలు చేసిన 2 ఎకరాలు ఎక్కడ కొనుగోలు చేశారో సదరు స్థలాన్ని చూపిస్తే ఆమెను స్వయంగా అభినందిస్తామని తెలిపారు. ఆమె ఇచ్చే 2 ఎకరాలతో పాటు, ప్రభుత్వ నిధులతో 3 ఎకరాల సమీకరించి పట్టణ మైనారిటీ వర్గాలకు తక్షణమే అప్పగిస్తే కౌన్సిల్ లోనే ఎమ్మెల్యే కి సన్మానం చేస్తామని తెలిపారు.

షాపుల మరమ్మతులపై వైసీపీ కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి...అధికారులకు సూటి ప్రశ్న.

కౌన్సిల్ అజెండాలోని 31 అంశమైన షాపుల మరమ్మతులపై తదితర అంశాలపై వైసిపి కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ నిధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు.ఈ విధంగా చేసుకుంటూ పోతే మున్సిపాలిటీ కు నష్టం వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బింగి రామ్మూర్తి కాంప్లెక్స్ వద్ద గల షాపులు కొంతమంది అద్దెలు కట్టాకుండా ఉంటే ఇన్ని సంవత్సరాల నుండి ఏం చేస్తున్నారని పేర్కొన్నారు. 32, 33,34 అంశాలను వాయిదా వేశారు.

వార్డుల్లో సంక్షేమ పథకాల పై సమాచారం ఇవ్వడం లేదు. కౌన్సిలర్ పాములపాటి శివ కుమారి.

పాములపాటి శివకుమారి మాట్లాడుతూ వార్డులో సంక్షేమ పథకాలు బయట వ్యక్తుల చేతుల మీదుగా పంపిణీ చేయిస్తున్నారని కౌన్సిల్ హాల్ లో పలువురు సభ్యులకు ఫోటోలు అందజేశారు. వార్డు కౌన్సిలర్ గా తనకు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనవార్డులో ఉన్న పలు సమస్యలపై మున్సిపల్ చైర్మన్ రఫానికి తెలియజేశారు. ఈ సమావేశానికి ముందుగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ సతీమణి వాయి సుతకు కౌన్సిలర్లు సంతాపం ప్రకటించారు.

## రైతులునష్టపోతున్నారని తెలియజేసిన వెంటనే.. ఎమ్మెల్యే స్పందించిన తీరు ప్రశంసనీయం: ఆర్‌బికె చైర్మన్ కావూరి.రమణారెడ్డి



చీరాల(ఒంగోలు) : నకిలీవిత్తనాల పంపిణీవలన రైతులునష్టపోతున్నారని తెలియజేసినవెంటనే, ఎమ్మెల్యే కరణం.బలరామకృష?మూర్తి, ఆయన తనయుడు వెంకటేష్‌బాబులు,స్పందించిన తీరు ప్రశంసనీయమని,ఆర్‌బికె అడ్వైజరిబోర్డ్ కమిటీచైర్మన్ కావూరి.రమణారెడ్డి అన్నారు. మండలంలోని ఈపూరుపాలెం,బోయినవారిపాలెం గ్రామాల్లో, వ్యవసాయ రైతులకు నకిలీపంట విత్తనాలు పంపిణీచేసారని,కావూరి.రమణారెడ్డి తెలియజేసినవెంటనే,ఎమ్మెల్యే కరణం బలరామకృష?మూర్తి, ఆయన తనయుడు కరణం.వెంకటేష్‌బాబు లు, తక్షణమేస్పందించి విత్తనాలను పరిశీలించి, వాస్తవాలుగుర్తించి, రైతులకు నష్టం కలుగకుండాచూడాలని సంబంధితఅధికారులను ఆదేశించారన్నారు.వారి ఆదేశానుసారం ఆర్‌బికె చైర్మన్ కావూరి.రమణారెడ్డి పర్యవేక్షణలో, వ్యవసాయశాస్త్రవేత్తలు సివిరామారావు,కృష?వేణి, చీరాల డివిజన్ఏడి ప్రభాకర్‌రావు,సత్తార్ లు,పొలంలోని పంటను,విత్తనాలను పరిశీలించారు.అనంతరం వ్యవసాయశాస్త్రవేత్తలు మాట్లాడుతూ, శ్యాంపిల్స్ సేకరించి తీసుకొనివెళు _న్నామని,అవి నకిలీవిత్తనాలా, మంచివిత్తనాలా అనేది శాస్త్రీయపరీక్ష జరిపి నిర్ధారణచేసి, రిపోర్టును వ్యవసాయఅధికారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.చైర్మన్ మాట్లాడుతూ,రైతులు నకిలీవిత్తనాలవలన నష్టపోయారని తెలిపినవెంటనే,స్పందించి అధికారులతోమాట్లాడి, సమస్యపరిష్కారానికి కృషిచేసిన ఎమ్మెల్యే బలరాంకు,ఆయనతనయుడు వెంకటేష్‌బాబుకు రైతులతరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## నూతన రిటైర్డ్ వైద్యఆరోగ్య ఉద్యోగులసంఘం కార్యవర్గ ఎన్నిక

చీరాల(ఒంగోలు) : ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు రిటైర్డ్ వైద్యఆరోగ్య ఉద్యోగులసంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశము, చీరాల యన్.జి.ఓ.భవనంలో, సంఘవర్కింగ్‌ప్రెసిడెంటు నున్నా.శివప్రసాద్ అధ్యక్షతన జరిగింది. అధ్యక్షులు పుసులూరి సత్యనారాయణ, కార్యనిర్వహణ అధ్యక్షులు యన్.శివప్రసాద్, సహాధ్యక్షులు ఎ.హరిబాబు, కె.సోమసుందరరావు, సిహెచ్.క్రిష?మూర్తి,ఉపాధ్యాక్షులు యమ్.ఉదయభాస్కరరావు, ఐ.హనుమంత రావు, కె.ఇ.మేరి ప్రధానకార్యదర్శి,పేర్లి.మోహనబాబు,సంయుక్త కార్యదర్శి వై. వెంకటేశ్వరరావు, యస్.మహబూబ్ పీరా,యమ్.అమ్మ ణమ్మ, ఆర్గనైజింగ్‌కార్యదర్శులు కె.శ్రీనివాసులు,డి.వెంకటరత్నం, ఎ.రామసీత,కోశాధికారి,డి.సువర?పాల్, మరో7మందిని కార్యనిర్వహాక సభ్యులుగా ఎన్నుకొన్నారు.

## పాఠశాలల్లో సోడియం హైపోక్లోరైట్ ద్రావణం పిచికారీ

**చందోలు సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి–మునీర్**





చందోలు (పిట్టలవానిపాలెం – ప్రజాపాలన) : కరోనా వైరస్ వ్యాప్తిని కట్టడి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని చందోలు సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి – మునీర్ అన్నారు. మండలంలోని చందోలు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చందోలు సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి–మునీర్ ఆధ్వర్యంలో సోడియం హైపోక్లోరైట్ ద్రావణాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పిచికారి చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కరోనా థర్డ్ వేవ్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. ముఖానికి తప్పనిసరిగా మాస్కును ధరిస్తూ చేతులను సబ్బు–శానిటైజర్లతో ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకుంటూ ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కరోనా నిబంధనలను తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు మురళీధర్ రావు, షమీం సుల్తానా, సచివాలయం సిబ్బంది, పాల్గున్నారు.

# బందు ప్రశాంతం..



నరసాపురం, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : జిల్లాల పునర్విభజనలో భాగంగా నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించకపోవడంతో వెల్లువెత్తిన నిరసనలలో భాగంగా అఖిలపక్ష జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నరసాపురం పట్టణంలో బందు సంపూర్ణంగా, ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలో బందుకు మద్దతుగా ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు, విద్యా సంస్థలను స్వచ్ఛందంగా మూసివేయడంతో జన సంచారం లేక రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. తెల్లవారుజాము నుండి అఖిలపక్ష నేతల ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పట్టణంలో బంద్ కార్యక్రమానికి మద్దతుగా తరలివచ్చారు. అఖిల పక్ష నేతలు ఆర్టీసీ బస్సులను అడ్డుకోవడంతో పోలీసుల సహాయంతో బస్సులను నడిపారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు పొత్తూరి రామరాజు, బొమ్మిడి నాయకర్, నెక్కంటి సుబ్బారావు, ఇలపకుర్తి ప్రకాష్, కోటిపల్లి సురేష్ తదితరులు మాట్లాడుతూ జిల్లాల పునర్విభజనలో భాగంగా రాష్ట్రంలోని 25 పార్లమెంటు నియోజకవర్గాలలో అన్ని పార్లమెంటు నియోజకవర్గ కేంద్రాలనే జిల్లా కేంద్రాలుగా ప్రకటించారని కానీ నరసాపురం జిల్లాకు మాత్రం జిల్లా కేంద్రంగా భీమవరంను ప్రకటించారని ఇది చాలా దుర్మార్గచర్య అని విమర్శించారు. బ్రిటిష్ కాలం నుండి నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంగా, డివిజన్ కేంద్రంగా కొనసాగుతుందని జిల్లా కేంద్రంగా నరసాపురంను ప్రకటిస్తే ప్రభుత్వ కార్యాలయాలు, విద్య, వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు రాకతో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారని కానీ ప్రభుత్వం జిల్లా కేంద్రంగా భీమవరంను ప్రకటించడంతో నియోజకవర్గ ప్రజలు తీవ్ర మనస్థాపానికి గురయ్యారని దీనికి వైసీపీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బాధ్యత వహించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు పొత్తూరి రామరాజు, బొమ్మిడి నాయకర్, నెక్కంటి సుబ్బారావు, నెక్కంటి క్రాంతికుమార్, ఇలపకుర్తి ప్రకాష్, కానూరి బుజ్జి, కోటిపల్లి సురేష్, పోలిశెట్టి సూరిబాబు, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పొన్నాల నాగబాబు, కంచర్ల నాగేశ్వరరావు, గునిశెట్టి శ్రీనివాస్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, అంబటి అరుణ, బొమ్మిడి కృష్ణమూర్తి, పోలిశెట్టి సాంబ, దివ్య సత్యం, నక్కా ఆనంద్, తాడివాడ రమేష్, కోరాడ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పై కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం



ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు,గుంటూరు జిల్లా పొన్నూరు మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు గురువారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దీప్తి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న కార్యక్రమంలో కార్యదర్శులు భాగస్వాములు కావాలని ఆమె కోరారు. వార్డు సచివాలయ సిబ్బంది సమన్వయంతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి నూరు శాతం అమలయ్యేలా గా పని చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంక్షేమ పథకాలు అమలు వాటి పనితీరు కార్యదర్శులకు వివరించారు.

## డిప్యూటీ స్పీకర్ ను కలిసిన పొన్నూరు ముస్లిం నాయకులు



ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు, రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతిని గురువారం బాపట్ల లోని ఆయన స్వగృహంలో పొన్నూరు ముస్లిం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పరిపాలన సౌలభ్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లా లు ఏర్పాటు చేయటం హర్షనీయమని పేర్కొన్నారు. అలానే బాపట్లను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయటం హర్షణీయమని డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బ్రహ్మయ్య, మైనార్టీ సీనియర్ నాయకుడు షేక్ సుల్తాన్, సయ్యద్ జాఫర్, సీనియర్ నాయకుడు సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సమ్మె నోటీసును అందజేసిన మునిసిపల్ కార్మికులు



కావలి జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి ::ఏఐటీయూసీ అనుబంధ సంస్థ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఫిబ్రవరి 7 నుండి సమ్మె చేపడుతున్నట్లు మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్లి అంకయ్య తెలిపారు. శుక్రవారం మునిసిపల్ మేనేజర్ కు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అశుతోష్ మిశ్రా ఇచ్చిన పిఆర్సీ కమిటీ నివేదికలోని గౌరవప్రదమైన ఫిట్మెంట్ కోసం ఎంతో ఆశగా ఎదురు చూశామని, కానీ సరైన ఫిట్మెంట్ ఇవ్వకుండా ఉద్యోగులను, ఉపాధ్యాయులను, కార్మికులను, అవుట్ సోర్సింగ్, తదితర వర్గాలను నిరాశపరిచారన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వంతో సమానంగా 10 సంవత్సరాలకు ఒక్కసారి పిఆర్సీ అమలు చేస్తామనడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి 7 నుండి ఎప్పుడైనా సమ్మె చేస్తామని తెలిపారు. కావలి మునిసిపాలిటీ లో కార్మికుల ఇపిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా జమచెయ్యాలని, ఇ–పాస్ కార్డులు జారీ చేయాలన్నారు. డైలీ వేజ్ కార్మికుల పెండిరగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, పర్మినెంట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు పెండిరగ్ లో ఉన్న కొబ్బరినూనె, చెప్పులు, సబ్బులు అందజేయాలని, యూనిఫామ్, కుట్టుకూలి వెంటనే ఇవ్వాలన్నారు. నాల్గవ డివిజన్ లో శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఏర్పాటుకే చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కావలి అధ్యక్షుడు ఎండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి గుంజి కొషోర్, ఏఐటీయూసీ నాయకుడు చేవూరు కొండయ్య, పసుపులేటి మహేష్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల పునర్విభజనలో అంబేద్కర్, జ్యోతిరావుపూలే, సావిత్రిబాయ్ పూలే పేర్లు పెట్టాలి: ఎస్.మల్లి




కావలి జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి : జిల్లాల పునర్విభజనలో భాగంగా ఆంధ్రరాష్ట్రంలో 13 జిల్లాలకు గాను 26 జిల్లాలుగా ఏర్పాటు చేస్తున్నందు వలన ఆ జిల్లాలలో ఏదో ఒక జిల్లాకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరుగాని, మహాత్మా జ్యోతిరావుపూలే పేరుగాని, రమాబాయి పేరుగాని, సావిత్రిబాయి పూలే పేరుగాని ఒక జిల్లాకి ఆ మహనీయులలో ఏదో ఒక పేరు మీద జిల్లా పేరు పెట్టాలని శుక్రవారం దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తన అనుచరులతో ఆర్‌డిఓ కార్యాలయ ఆవరణంలో ధర్నా నిర్వహించి డివిజన్ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జిల్లాకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు పేరు పెట్టారని పాడేరుకు అల్లూరు సీతారామరాజు పేరు పెట్టారని నెల్లూరుకు శ్రీ పొట్టి శ్రీరాములు పేరు పెట్టారని, కడపకు వైఎస్ఆర్ జిల్లాగా పేరు పెట్టారని రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు ఒక్క జిల్లాకైనా పెట్టాలని వారు డిమాండ్ చేసారు. అదే విధంగా భారతదేశంలో బాలికలకు విద్య నేర్పించినటు వంటి మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే పేరుపెట్టాలని ఎన్నో త్యాగాలు చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే పెట్టాలని వారందరు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆ మహనీయుల పేర్లను ఏదో ఒక జిల్లాకు పెట్టాలని వారు డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంపిణీకి సిద్ధమైన డస్ట్ బిన్‌లు



ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు, పొన్నూరు పురపాలక సంఘం లోని వివిధ వార్డుల్లో పారిశుధ్య మెరుగుపరచడానికి ప్రభుత్వం ఇంటింటికి ఉచితంగా 3 డస్ట్ బిన్ ను పంపిణీ చేస్తుంది. ఈ నేపథ్యంలో పొన్నూరు పురపాలక సంఘం 23 వ వార్డు లో మూడు రకాల డస్ట్ బిన్ లను పంపిణీకి సిద్ధం చేసింది. సచివాలయ సిబ్బంది రేపటి నుంచి వార్డులోని 630 గృహాలకు డస్ట్ బిన్ ను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచారు.

## జిల్లాపరిషత్తు సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి



గుంటూరు. ప్రజాపాలన :లిజడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన జిల్లాపరిషత్తు సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి హాజరయ్యారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఛైర్‌పర్సన్ క్రిస్టినా అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.14.20 కోట్లతో అంచనాతో బడ్జెట్‌ను అధికారులు రూపొందించారు. అజెండాలో పరిపాలన అంశాలనే చేర్చారు. ఛైర్‌పర్సన్ క్రిస్టినా అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేసిన వాటికి ఆమోదం తెలిపారు. బడ్జెట్‌ని ఆమోదింపజేసుకుని అనుమతి కోసం ప్రభుత్వానికి పంపారు.



# దిల్ రాజు ఎందుకలా అబద్ధం చెప్పాడు



ఫిల్మ్ ఇండస్ట్రీలో ఒకరు చేసిన సినిమాని తాను చేశానని పేరేసుకోవడం... ఒకరి కథని తన కథే అని చెప్పుకోవడం సర్వసాధారణం. అత్యధిక భాగం ఒకరి క్రెడిట్ ని తమ ఖాతాలో వేసుకోవాలని తద్వారా వార్తల్లో నిలవాలని ప్రయత్నించని వారంటూ వుండరు. అయితే కొంత మంది మాత్రం ఎంత చేసినా తమ పని మాట్లాడాలే కానీ తమ గురించి తాము చెప్పడానికి ఇష్టపడరు. అలాంటి వ్యక్తుల్లో ముందు వరుసలో నిలుస్తున్నారు ప్రముఖ నిర్మాత దిల్రాజు.ఇప్పటి వరకు ఆయన ఎన్నో చిత్రాల విజయాల వెనక వున్నారు. కానీ ఏనాడూ ఈ సినిమా నావల్లే హిట్ అయిందని చెప్పుకున్న సందర్భాలు లేవు. ఎప్పటిలాగే దిల్ రాజు తాజాగా ఓ చిత్రానికి వెన్నుదన్నుగా నిలిచారు. కానీ ఆ విషయాన్ని మాత్రం బయటపడనివ్వడం లేదు. ఇటీవలే ఆయన ఓ సినిమా ఫంక్షన్ కు హాజరయ్యారు. అంతే కాకుండా ఆ మూవీ విజయవంతంగా థియేటర్ల లో విడుదల కావడానికి తన వంతు ఎంత చేయాలో అంత చేశారు. అంత చేసినా ఈ సినిమాకు తనకు ఎలాంటి సంబంధం లేదని మేకర్స్ కి సహాయం చేయడానికి మాత్రమే తాను ఇక్కడికి వచ్చానని ఫంక్షన్ సాక్షిగా అబద్ధం చెప్పారు. నిజానికి ఈ చిత్రానికి దిల్ రాజు 7 నుంచి 9 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఆ పెట్టుబడి సినిమా ఓటీటీ హక్కులు అమ్మిన తరువాతే ఆయన చేతికి వస్తుంది. ఈ విషయాన్ని కూడా ఆయన దాయడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న చాలా మంది దిల్ రాజు ఎందుకిలా అబద్ధం చెబుతున్నాడని షాకవుతున్నారు. అయితే దిల్ రాజు ఆలోచన మరోలా వుంది. తాను పెట్టిన పెట్టుబడి గురించి చెబితే సినిమాకు మొత్తం తానే అని అంతా భావించి అసలు నిర్మాతని పక్కన పెట్టే అవకాశం వుంది. దాని వల్ల ఆయన గౌరవం దెబ్బతింటుంది. అది ఆలోచించారు కాబట్టే దిల్ రాజు తనకు ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని అబద్ధం చెప్పారట.అంతే కాకుండా ఈ సినిమాకు డబ్బులు రావచ్చు రాకపోవచ్చు కానీ అవార్డులు మాత్రం వస్తాయని దాని వల్ల ఈ ప్రాజెక్ట్ కి డబ్బులు పెట్టింది తానే అని తెలిస్తే సదరు నిర్మాతకు దక్కాల్సిన గౌరవం దక్కదరి దిల్ రాజు ఫీలయ్యారట. ఆ కారణంగానే తను అబద్ధం చెప్పారని తెలిసి ప్రతీ ఒక్కరు దిల్ రాజు గొప్పతనాన్ని ప్రశంసిస్తున్నారు. అంతే కాకుండా తన మంచి మనసుతో దిల్ రాజు ఎంతో మంది హృదయాల్ని గెలుచుకున్నారని తోటి నిర్మాతకు క్రెడిట్ ఇవ్వాలన్న ఆయన తపన నిజంగా అభినందనీయమని దిల్ రాజుపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం దిల్ రాజు వరుస భారీ ప్రాజెక్ట్ లని నిర్మిస్తున్న క్షణం తీరిక లేని బిజీలో వున్నారు.

## ప్రస్తుతానికి "భీమ్లా నాయక్" రిలీజ్ పై ఎలాంటి మార్పు లేదు.?




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు టాలీవుడ్ హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ అండ్ మోస్ట్ అవైటెడ్ సినిమా "భీమ్లా నాయక్" కోసం అందరికీ తెలిసిందే. దర్శకుడు సాగర్ కే చంద్ర తెరకెక్కిస్తున్న ఈ చిత్రం కోసం మాస్ ఆడియెన్స్ సహా పవన్ అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మరి ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ పట్ల మేకర్స్ ఆల్రెడీ ఒక డేట్ ని కన్ఫర్మ్ చేసిన సంగతి తెలిసిందే. వచ్చే ఫిబ్రవరిలోనే 25వ తారీఖున మేకర్స్ రిలీజ్ చెయ్యబోతున్నారు. ఇక ఇప్పుడు మళ్ళీ సినీ వర్గాల్లో ఈ సినిమాపై లేటెస్ట్ క్లారిటీ వినిపిస్తుంది. ఈ సినిమా రిలీజ్ విషయంలో ఎలాంటి మార్పు లేదట.అనుకున్న సమయానికే రిలీజ్ చేయనున్నారట. అలాగే మరికొన్ని రోజుల్లో మళ్ళీ సినిమా నుంచి అప్డేట్స్ కూడా స్టార్ట్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా సితార ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# 'పుష్ప' సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న బన్నీ



అల్లు అర్జున్ ఇప్పుడు దుబాయ్ లో ఉన్నాడు. 'పుష్ప' తెచ్చిన సక్సెస్ ను ఒక రేంజ్ లో ఎంజాయ్ చేస్తున్నాడు. ఫ్యామిలీతో కలిసి మరిన్ని దేశాలలో ఒక రౌండ్ వేసి రావడానికి రెడీ అవుతున్నాడని అంటున్నారు. అల్లు అర్జున్ ఒక సినిమాను ఒప్పుకున్నాడంటే ముందుగా తన పాత్రకి తగిన లుక్ ఉండేలా చూసుకుంటాడు. ఆ లుక్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతాడు. అలాగే 'పుష్ప' సినిమా కోసం ఆయన గెడ్డం .. మీసాలు పెంచాడు. ఇక ఈ సినిమా షూటింగు చాలాకాలం పాటు కొనసాగింది. షెడ్యూల్ కి .. షెడ్యూల్ కి మధ్య గ్యాప్ వచ్చినప్పటికీ కరోనా కారణంగా ఆయన ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి.అందువలన షూటింగు లేని సమయంలో ఆయన ఇంటిపట్టునే ఉన్నాడు. ఇక లాక్ డౌన్లు తీసేసిన తరువాత ఆయన వరుసగా షూటింగులో పాల్గొంటూ వెళ్లాడు. ఎక్కువగా మారేడుమిల్లి ఫారెస్టులో ఈ సినిమా షూటింగ్ నడిచింది. ఈ సినిమాకి ముందుగానే విడుదల తేదీ ఇచ్చేయడం వలన ఆ సమయానికి థియేటర్లలో వదలాలనే నిర్ణయంతో ఉరుకులు పరుగులు పెట్టారు. ఆ టెన్షన్ నడుస్తూ ఉండగానే ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఈ సినిమా విడుదలైన తొలి రోజునే నెగెటివ్ టాక్ వచ్చింది. దాంతో సక్సెస్ పార్టీల పేరుతో బన్నీ ఒంటిచేత్తో ఆయా నగరాలకు తిరుగుతూ థియేటర్లకు వెళ్లేవారి సంఖ్య తగ్గకుండా చూసుకున్నాడు.ఇక మొత్తానికి ఈ సినిమా కాస్త టెన్షన్ పెట్టినప్పటికీ భారీస్థాయిలో వసూళ్లను రాబట్టింది. పాత రికార్డులను చెరిపేసి కొత్త రికార్డులను నమోదు చేసింది. తెలుగులోనే కాకుండా హిందీతో పాటు ఇతర భాషల్లోను మంచి వసూళ్లను రాబట్టింది. హిందీలో ఈ సినిమా స్ట్రైట్ సినిమాలకు మించిన వసూళ్లను రాబట్టడం విశేషం. ఇలా ఈ సినిమా అనూహ్యమైన విజయాన్ని సాధించడం .. బన్నీ మార్కెట్ ను మరింతగా పెంచేయడం జరిగిపోయింది. దాంతో ఇప్పుడు బన్నీ ఫుల్ ఖుషీ అవుతున్నాడు. ఈ సక్సెస్ ను ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేస్తున్నాడు. దుబాయ్ వీధుల్లో విహరిస్తున్నాడు. మరిన్ని దేశాలను చుట్టబెట్టే ఆలోచనలో ఆయన ఉన్నట్టుగా చెప్పుకుంటున్నారు. త్వరలో 'పుష్ప 2' సినిమా షూటింగు మొదలు కానుంది. మొదటి భాగానికి మించిన రిస్క్ చేయనున్నట్టు సుకుమార్ చెప్పిన సంగతి తెలిసిందే. అందువలన ఒక దీక్షతో ఈ సినిమాను బన్నీ పూర్తిచేయనున్నాడు. ఆ వెంటనే బోయపాటి ప్రాజెక్టును కూడా చేయనున్నాడు. అందువలన సమయం కుదరక పోవచ్చునే ఉద్దేశంతో ఆయన ఇప్పుడే సరదాగా ఫ్యామిలీతో కలిసి ఒక ట్రిప్ వేస్తున్నాడన్న మాట.

# నాపై కూడా ఐరన్ లెగ్ ముద్ర వేశారు: కీర్తి సురేశ్



కీర్తి సురేశ్ ప్రధాన పాత్రను పోషించిన 'గుడ్ లక్ సఖి' ఈ రోజునే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. నాగేశ్ కుకునూర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను సుధీర్ చంద్ర నిర్మించాడు. ఈ సినిమాలో కీర్తి సురేశ్ గిరిజన యువతిగా కనిపిస్తుంది. ఊళ్లో వాళ్లంతా కూడా ఆమెను ఐరన్ లెగ్ గా చూస్తుంటారు. ఆమె ఎదురొస్తే ఎలాంటి పనైనా ఆగిపోవలసిందే .. ఎలాంటివారైనా నష్టాలపాలు కావలసిందే. ఈ విషయాలను ఒక పాటలో చూపించేశారు కూడా. అందువలన ఆమె కనిపిస్తే చాలు వాళ్లంతా కంగారు పడిపోతుంటారు. త్వరగా పెళ్లి చేసుకుని తమ ఊరు నుంచి ఎప్పుడు వెళ్లిపోతావని అడుగుతుంటారు.అలా అంతా ఒక నష్ట జాతకురాలుగా చూసే ఒక యువతి అంతర్జాతీయ స్థాయిలో ఆ ఊరికి ఎలాంటి పేరు తెచ్చిపెట్టిందనేదే ఈ కథ. ఈ సినిమాను గురించి కీర్తి సురేశ్ మాట్లాడుతూ కెరియర్ ఆరంభంలో తాను కూడా ఐరన్ లెగ్ అనే విమర్శలను ఎదుర్కొన్నానని చెప్పింది. "మలయాళ ఇండస్ట్రీలో హీరోయిన్ గా నా కెరియర్ మొదలైంది. నా మొదటి సినిమా కొన్ని కారణాల వలన ఆగిపోయింది. ఆ తరువాత రెండు సినిమాలు కూడా మధ్యలోనే ఆగిపోయాయి. దాంతో కొంతమంది నాపై ఐరన్ లెగ్ ముద్రవేశారు. నన్ను పెట్టుకుంటే ఆ సినిమా ఆగిపోతుందనే ప్రచారం చేశారు.అలాంటి ప్రచారం కారణంగా కొన్ని అవకాశాలు పోయాయి. ఐరన్ లెగ్ అనే విమర్శలు నా వరకూ వచ్చినప్పుడు నాకు చాలా బాధ కలిగేది. అయినా పట్టించుకోనట్టుగా నా పనిని నేను చేస్తూ వెళ్లాను. ఐరన్ లెగ్ అనే విమర్శల నుంచి నేను బయటపడటానికి దాదాపు మూడేళ్లు పట్టింది. నాకే కాదు .. కెరియర్ ను మొదలుపెట్టిన చాలా మంది కథానాయికలు ఇలాంటి విమర్శలను ఎదుర్కొన్నవారే. వాళ్లంతా కూడా నా మాదిరిగా బాధపడినవారే. నా పనితీరే నాకు సక్సెస్ ను తెచ్చిపెడుతుంది. ఆ సక్సెస్ మాత్రమే ఆ విమర్శలకు సమాధానం చెబుతుందని భావిస్తూ ముందుకు వెళ్లాను. చివరికి నేను అనుకున్నదే జరిగింది. ఒక్కో సక్సెస్ పడుతూ ఉండటంతో విమర్శలన్నీ చెదిరిపోయాయి. అవమానించిన వాళ్లంతా మళ్లీ కంటికి కనిపించలేదు" అని చెప్పుకొచ్చింది. ఇక తెలుగులో కీర్తి సురేశ్ 'సర్కారువారి పాట' చేస్తోంది. మహేశ్ బాబు కథానాయకుడిగా పరశు రామ్ ఈ సినిమాను రూపొందిస్తున్నాడు. అలాగే 'భోళా శంకర్'లో చిరంజీవి చెల్లెల్లి పాత్రలో ఆమె కనిపించనుంది. నాని హీరోగా చేస్తున్న 'దసరా' సినిమాలోను ఆమెనే హీరోయిన్. తమిళంలో ఆమె చేసిన 'సానికాయిధం' విడుదలకి ముస్తాబవుతోంది. చూస్తుంటే కీర్తి సురేశ్ కి ఈ ఏడాది వరుస హిట్లు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సలార్ బ్యూటీ బర్త్డే ట్రీట్ వచ్చేసింది




పవన్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన కాటమ రాయుడు చిత్రంతో టాలీవుడ్ కు బ్రేకిచ్చింది శృతిహాసన్ కొంత విరామం తరువాత మాస్ మహారాజా రవితేజ నటించిన క్రాక్ మూవీతో మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. చాలా గ్యాప్ తరువాత శృతి చేసిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచి శృతిహాసన్ కు మళ్లీ గ్రాండ్ వెల్కమ్ పలికింది. ఈ మూవీ సక్సెస్ తో రెట్టించిన ఉత్సాహంతో వున్న శృతిహాసన్ ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో కలిసి నటిస్తోంది. ప్రభాస్ నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ సలార్. కన్నడ స్టార్ యష్ తో కేజీఎఫ్ వంటి సంచలన చిత్రాన్ని తెరకెక్కించి దేశ వ్యాప్తంగా హాట్ ఫేవరేట్ గా నిలిచారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఆయన ప్రస్తుతం సలార్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. హొంబలే ఫిలింస్ బ్యానర్ పై నిర్మాత విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. కోల్ మైన్స్ నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ స్టోరీగా రూపొందుతున్న ఈ మూవీలో ప్రభాస్ కు జోడీగా శృతిహాసన్ నటిస్తోంది. శుక్రవారం జనవరి 28న శృతిహాసన్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఈ మూవీ మేకర్స్ శృతిహాసన్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని విడుదల చేశారు. ఈ రోజుని స్పెషల్ గా జరుపుకోవాలని ఎదురుచూస్తున్న అభిమానులకు మరింత స్పెషల్ న్యూస్ ని అందించిన వారి ఆనందాన్ని రెట్టింపు చేశారు. అంతే కాకుండా ఇందులో శృతిహాసన్ క్యారెక్టర్ పేరుని కూడా మేకర్స్ రివీల్ చేశారు. ఇందులో శృతి పాత్ర పేరు ఆధ్యా. ఫస్ట్ లుక్ పోస్టర్ లో శృతి సీరియస్గా ఆలోచిస్తున్నట్టు కనిపిస్తోంది.లైట్ మెరున్ కలర్ చుడిదార్ లో శృతి కనిపిస్తున్న తీరు ఆమె సీరియస్ లుక్ ఆకట్టుకుంటోంది. శృతిహాసన్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని షేర్ చేసిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాడు. అంతే కాకుండా సలార్ ప్రాజెక్ట్ లో తను ఓ భాగం అయినందుకు అభినందనలు తెలియజేశాడు. ఆమె వల్లే సెట్ కు కలర్ వచ్చిందని చెప్పుకొచ్చాడు. ఇటీవలే యూరప్ ట్రిప్ ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న ప్రభాస్ త్వరలో ఈ మూవీ తాజా షెడ్యూల్ లో పాల్గొనబోతున్నారు. ఇప్పటి వరకు ఈ మూవీ చిత్రీకరణ దాదాపు 50 శాతం పూర్తయింది. కోవిడ్ కారణంగా గత కొన్ని రోజులుగా బ్రేక్ ఇచ్చిన ఈ మూవీ తాజా షెడ్యూల్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. మిగతా భాగాన్ని వీలైనంత త్వరలో పూర్తి చేసి చిత్రాన్ని ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇందులో శృతిహాసన్ కూడా పవర్ ప్రాధాన్యత వున్న పాత్రలో కనపించనుందని తెలుస్తోంది.

## అక్కడ 30 కోట్లు వసూలు చేసిన పుష్పరాజ్!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం పుష్ప ది రైజ్. పాన్ ఇండియా మూవీ గా విడుదల అయిన ఈ చిత్రం భారీ వసూళ్లను రాబడుతోంది. తాజాగా ఈ చిత్రం తమిళనాడు లో మరో రికార్డ్ క్రియేట్ చేయడం జరిగింది. ఇప్పటి వరకు అక్కడ విడుదల అయిన తెలుగు చిత్రాల్లో బాహుబలి సిరీస్ ల తర్వాత భారీ వసూళ్ళను రాబట్టిన చిత్రం గా నిలిచింది. అక్కడ 30 కోట్ల రూపాయలని రాబట్టి పుష్పరాజ్ తన సత్తా చాటుతున్నారు.రష్మీక మందన్న హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం లో సమంత స్పెషల్ సాంగ్ లో నటించడం జరిగింది. సునీల్, అనసూయ భరద్వాజ్, అజయ్ ఘోష్, ఫాహద్ ఫజిల్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందించడం జరిగింది. ఈ చిత్రం కి సంబంధించిన రెండవ పార్ట్ పుష్ప ది రూల్ త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com